ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

శుక్రవారం 27, మార్చి 2026 16 పేజీలు






## నేడు జగదభిరాముని

# దివ్య కళ్యాణం

## శ్రీరామ నామంతో మార్మోగుతున్న క్షేత్రం





2వ పేజీలో...



- మిథిలా స్టేడియంలో పుష్ప కాంతుల మధ్య కల్యాణ వేదిక
- సీఎం దంపతుల చేతుల మీదుగా ముత్యాల తలంబ్రాలు
- రూ.351 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- భక్తులతో కిటకిటలాడుతున్న భద్రాచలం వీధులు
- 470 ఆర్టీసీ బస్సులతో భారీ రవాణా సదుపాయం
- మూడు లక్షల లడ్డూలతో ప్రసాద సిద్ధం
- ఎల్ఈడీ స్క్రీన్లతో ప్రత్యక్ష వీక్షణ ఏర్పాట్లు
- నేత్రపర్వంగా ఎదుర్కోలు ఉత్సవం
- 2 వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత
- భక్తులకు అన్నదానం, తాగునీరు, ఉచిత సేవలు
- పూలతో, విద్యుత్ దీపాలతో అద్భుత అలంకరణ

**భద్రాచలం ప్రభాతవార్త :** భక్తి, భవ్యత, వైభవాలకు నిలయమైన భద్రాద్రి నేడు శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవంతో ఆధ్యాత్మిక కాంతులీనుతోంది. వసంతపక్ష బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరుగుతున్న ఈ దివ్య కళ్యాణాన్ని తిలకించేందుకు దేశ నలుమూలల నుంచి లక్షలాది భక్తులు తరలివచ్చారు. శ్రీరామ" నామస్మరణతో క్షేత్రం మార్మోగిపోతోంది. మిథిలా స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపాన్ని రూ.8 లక్షల వ్యయంతో 40 రకాల పుష్పాలతో అద్భుతంగా అలంకరించారు. మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి దివ్య కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే పట్టణమంతా విద్యుత్ దీపాలతో, పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. గత ఏడాది తొలిసారి పాల్గొన్న ఆయన, ఈసారి రెండోసారి అధికారికంగా హాజరవడం విశేషం. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం, మంత్రివర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.

కళ్యాణం అనంతరం భద్రాచలం దేవాలయ అభివృద్ధికి సంబంధించి రూ.351 కోట్ల పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. మొత్తం రూ.586 కోట్ల

## అమరావతి జగదల్పూర్ మధ్య రవాణా సౌకర్యాల

# విస్తరణకు ప్రణాళికలు



2వ పేజీలో...

భద్రాచలం, ప్రభాతవార్త అమరావతి-జగదల్పూర్ మధ్య రవాణా సౌకర్యాల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు

- రామాలయ అభివృద్ధి నమూనాను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





## వైభవంగా ఎదుర్కోలు ఉత్సవం

# నేడు జగదభిరాముని దివ్య కల్యాణం

## మొదటి పేజీ తరువాయి..





అంచనాలతో రూపొందించిన ప్రణా ళికలో తొలి దశగా ఈ పనులు చేపట్టనున్నారు. పుష్కరాల నాటికి పనులు పూర్తి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేశారు. 26 సెక్టార్లలో 31,480 మందికి ప్రత్యక్షంగా కళ్యాణ దర్శనం కల్పిస్తున్నారు. అందులో 16,480 టికెట్‌దారులు కాగా, 15 వేల మంది ఉచితంగా గ్యాలరీ ద్వారా వీక్షించేలా సదు పాయం కల్పిం చారు. ప్రతి సెక్టార్‌లో లినిదీ స్క్రీన్లు ఏర్పాటు చేసి భక్తులు ఎక్కడి నుంచైనా కళ్యాణాన్ని వీక్షించేలా చర్యలు తీసుకున్నారు.

అన్నదానం, తాగునీరు, ఉచిత క్లాక్‌రూములు, పులిహోర పొట్లాల పంపిణీ వంటి సేవలను వివిధ సేవా సంస్థలు నిర్వహిస్తున్నాయి. గోదావరి కరకట్టల వద్ద తాత్కాలిక వసతి కల్పించారు. పట్టణమంతా 250 కూలర్లు, 50 టన్నుల ఏసీలు, 250 ఫ్యాన్లు ఏర్పాటు చేసి భక్తులకు ఉపశమనం కల్పిస్తున్నారు.

రవాణా సౌకర్యాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ఆర్టీసీలు కలిపి 470 బస్సులను నడుపుతున్నాయి. మూడు లక్షలకు పైగా లడ్డూలను సిద్ధం చేశారు.



భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది. వరంగల్ రేంజ్ ఐజీ పర్యవేక్షణలో సుమారు 2 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, మహిళా పోలీసులు, బాంబ్ డిస్పోజల్ బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్నాయి.

ఇక గురువారం రాత్రి జరిగిన ఎదుర్కోలు ఉత్సవం భక్తులను మంత్రముగ్ధులను చేసిం ది. ఉత్సవ విగ్రహాలను పుష్పాలతో అలం కరించి పల్లకిపై తీసుకొచ్చి సీతారా ములను ఎదురెదురుగా ఆసీనులను చేయ డం, వైదిక బృందం వర్ణనలు, మంగళ వాయి ద్యాల నడుమ మాలాపరివర్తన కార్యక్రమం భక్తులకు నేత్రపర్వంగా మారింది.

నేడు తెల్లవారుజాము నుంచే సుప్రభాత సేవలు, అభిషేకాలు, దర్శనాలు ప్రారంభ మయ్యాయి. ఉదయం ఊరేగింపుగా ఉత్స వమూర్తులను కల్యాణ మండపానికి తీసుకెళ్లి మధ్యాహ్నం కల్యాణం నిర్వహిస్తారు. సాయంత్రం తిరువీధి సేవలు, చంద్రప్రభ వాహ న సేవతో ఉత్సవాలు కొనసాగ నున్నాయి.

భద్రాద్రి నేడు నిజమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా మారి, భక్తి తరంగాల్లో మునిగిపోయింది. శ్రీ సీతారాముల దివ్య కల్యాణాన్ని దర్శించడం భక్తులకు అపూర్వ పుణ్యఫలంగా భావి స్తున్నారు.

# అమరావతి - జగదల్పూర్ మధ్య రవాణా సౌకర్యాల విస్తరణకు ప్రణాళికలు

## మొదటి పేజీ తరువాయి..



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భద్రాచలంలో గురువారం శ్రీరామనవమి ఏర్పాట్లను, సీఎం రాక సందర్భంగా జిల్లా అధికారులు చేస్తున్న ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి తుమ్మల విలేకర్లతో మాట్లాడుతూ భద్రాచలాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నామని, దేశవ్యాప్తంగా భద్రాచలం వచ్చే భక్తులకు ప్రస్తుతం బస్సు సౌకర్యం మాత్రమే ఉండగా రాబోయే రోజుల్లో విమాన, రైలు మార్గాలను కల్పిస్తామని ఇందుకు మార్గం సుగమం చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శ్రీరామనవమికి జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేసి, అధికారులందరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలఅన్నారు. అలాగే వీఐపీలు, వివిఐపీలు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని మంత్రి ఆదేశించారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.351 కోట్లను మంజూరు చేసామని, స్వామివారి కల్యాణం అనంతరం ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భక్తులకు మరింత సౌకర్యం కల్పించేందుకు రహదారులు, రైల్వే, నదీ మార్గాల అభివృద్ధిపై చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకొని కరకట్టల ఎత్తు పెంపు, ఘాట్‌ల నిర్మాణం, రెండో పీట నిర్మాణం వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో భక్తుల రాకను మరింత సులభతరం చేసే దిశగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అలాగే రూ.580 కోట్లతో చేపట్టే రామాలయ అభివృద్ధి పనుల నమూనా చిత్రంను మంత్రి తుమ్మల ఆవిష్కరించారు.

అనంతరం భద్రాచలం అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికల ఫోటోలను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఎస్పీ రోహిత్ రాజ్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే 20 ఏళ్ల వరకు జైలు శిక్ష

## -మంథని ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్

## -ముత్తారంలో యాంటి డ్రగ్ అవైర్నెస్ ప్రోగ్రాం

ముత్తారం, ప్రభాతవార్త:



డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే 20 ఏళ్ల వరకు జైలు శిక్ష పడుతుందని మంథని ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్ హెచ్చరించారు. గురువారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముత్తారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలను, చట్టపరమైన కఠిన శిక్షలను గ్రామ ప్రజలకు వివరించారు. 18 నుండి 30 ఏళ్ల లోపు యువత డ్రగ్స్ పట్ల ఆకర్షితులయ్యే అవకాశం ఉందని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల చట్టం 1985 ప్రకారం డ్రగ్స్ కేసులలో పట్టుబడిన వారికి 10 నుండి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రెండు లక్షల రూపాయల వరకు జరిమానా విధిస్తారని తెలిపారు. వ్యసనానికి గురై జీవితాలను జైలు పాలు చేసుకోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహేందర్, నిరంజన్, రఘు, రవి పాల్గొన్నారు. అనంతరం పారుపల్లి గ్రామంలో గతంలో నాటు సారాయి అమ్ముతూ పట్టుబడిన నీలం లక్షి ్మ, మెట్టు లక్షి ్మలను ముత్తారం తాసిల్దార్ ఎదుట లక్ష రూపాయల పూచీకత్తుతో ఏడాది కాలానికి బైండోవర్ చేశారు.

# జల సంరక్షణ అందరి బాధ్యత

మంథని రూరల్ ప్రభాతవార్త :



భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత అని, అందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా భూగర్భ జలవనరుల అధికారి జి లావణ్య అన్నారు.. గురువారం మంథని మండలం పుట్టపాక గ్రామంలో నీటి సంరక్షణ అనే అంశంపై ప్రత్యేక కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూగర్భ జల పరిరక్షణ ప్రజలందరి తక్షణ కర్తవ్యం అని తెలిపారు. నీటి పొదుపు, సంరక్షణ, నీటి లెక్కింపు, ఇంకుడు గుంతల ఏర్పాటు, ఆరుతడి పంటల సాగు తదితర అంశాలపై రైతులకు, మహిళలకు అవగాహన కల్పించారు. రోజు రోజుకూ అడుగంటుతున్న భూగర్భ జలాలను పరిరక్షించుకొని నీటి నిల్వలను పెంపొందించుకోవాల్సి న బాధ్యత అందరిపై ఉందని, ముఖ్యంగా మహిళల పాత్ర ముఖ్యమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైడాలజిస్ట్ సీహెచ్ వేణు, సర్పంచ్ రాజ బాబు, ఉప సర్పంచ్ శ్రవణ్, రిసోర్స్ పర్సన్ లక్షి ్మరాజం,ఎన్జివో రేఖ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 68 సబ్ స్టేషన్ లో సుమారు 17 కోట్లతో ఆటో మీషన్ విధానం

## జిల్లాలో 1,30 లక్షల మందికి గృహ జ్యోతి పథకం

### విద్యుత్ ఎస్ ఈ గంగాధర్

రామగిరి ప్రభాతవార్త పెద్దపల్లి జిల్లాలో 68 సబ్ స్టేషన్ లో సుమారు 17 కోట్ల రూపాయలతో ఆటో మిషన్ విధానం ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ ఎస్ ఈ, వి. గంగాధర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ సబ్ స్టేషన్ ను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లా విద్యుత్ సంస్థ పరిధిలో నెంబర్ వన్ గా నిలిచిందని, దీనికి కారణం విద్యుత్ అధికారులు సిబ్బంది తోపాటు సీఎన్ఎండి వరుణ్ రెడ్డి కారణమని తెలిపారు. జిల్లాలో నిరంతర విద్యుత్ కోసం ప్రతి సబ్ స్టేషన్ లో రెండు పీటిఆర్లు పెట్టామన్నారు. ఫాల్ట్ ఫాస్ట్ ఇండికేటర్ సిస్టం ద్వారా లైన్ బ్రేక్ అయినప్పుడు స్థానిఏ ఈ కి మెసేజ్ వచ్చే విధానం ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 9 సబ్ స్టేషన్ల నిర్మాణం జరుగుతుందని జూన్2లోగా 6 సబ్ స్టేషన్లు పూర్తి చేస్తామన్నారు. ప్రజా పాలన 99 రోజులలో రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్నా తీర్చుతామన్నారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో 1.30 లక్షల మంది వినియోగదారులకు గృహజ్యోతి అందుతుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీలకు ఈ స్కీమ్ అందే అందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో మంథని ఏడి ఈ ,వి. వెంకట నారాయణ, ఏఈ కే.మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడికి సన్మానం

*తల్లాడ, మార్చి 26, ప్రభాతవార్త*

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్‌ను ఇటీవల జిల్లా



కార్యదర్శులుగా ఎంపికైన కాపా సుధాకర్, కేతేపల్లి భాస్కరరావు, గోవిందు శ్రీను, మర్సకట్ల బాబురావులు సన్మానించారు. ఇటీవలే తమను కాంగ్రెస్ కార్యదర్శులుగా ఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించిన నూతి సత్యనారాయణ గౌడ్‌కు వారు అభినందనలు తెలిపారు.

## జీవనోపాధి కోసం కుట్టు మిషన్ పంపిణి

*తల్లాడ, మార్చి 26, ప్రభాతవార్త*



మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు సోదరి కట్టా జ్యోత్స్న జన్మదినం సందర్భంగా గురువారం సన్‌రైజ్ అభ్యుదమ సేవా సమితి ద్వారా ఆధ్వర్యంలో పేదరికంలో ఉన్న సాదం రమ్య తనుజకు జీవనోపాధి కోసం కుట్టు మెషిన్‌ను, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటి ఏనుగు సురేష్‌బాబు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతీ దాస్, ఏనుగు సుమన్‌బాబు, శోభన్, పంచాయితీ కార్యదర్శి లావణ్య, ఎఫ్‌ఏ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ మెంబర్ గా రంగా జనార్ధన్ రావు మిట్టపల్లి నాగేశ్వరావు నియమితులయ్యారు

*వైరా టౌన్ మార్చి 26 (ప్రభాతవార్త)*

భద్రాచలం రామాలయం ట్రస్ట్ బోర్డు ఉత్సవా కమిటీ మెంబర్ గా





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా వైరా కి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు రంగా జనార్దన్ రావు మరియు మిట్టపల్లి నాగేశ్వరావు (నాగి) నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ మాట్లాడుతూ మా మీద నమ్మకంతో భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ మెంబర్లుగా గా అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మరియు మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణకు ,మాజీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ కు, కార్పొరేషన్ చైర్మన్ లకు ఈ సందర్భంగా వారు ఇరువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీతారాముల వారి పెళ్లికి ముస్తాబైన మందిరాలు

*కామేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*

లోక కళ్యాణార్థం జరిగే జగదభిరాముడు వివాహాన్ని కామేపల్లి మండలం లో శుక్ర వారం గ్రామ గ్రామాన, వాడవాడల్లో వైభవంగా నిర్వహించేందుకు దేవాల యాలను ఉత్సవ కమిటీలు, గ్రామ పెద్దలు గురువారం ముస్తాబు చేశారు.ప్రత్యేక మండపాలను సిద్ధం చేశారు. మండల కేంద్రమైన కామేపల్లి లోని గురు మందిరం,షిరిడి సాయిబాబా మందిరం, హరిజన,గిరిజన కాలనీలలో సీతారాము ల కమిటీ ఆధ్వర్యంలోను గోపాలపురం క మ్యూనిటీ హాల్ ప్రాంగణంలో హనుమాన్ దేవాలయం,రామకృష్ణాపురంలోని శ్రీ సు వర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో వివిధ గిరిజన కాలనీలలో అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని జరిపేం దుకు ముస్తాబు చేశారు. మహా అన్నదా నం చేసేందుకు సైతం వారు ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగింది

## సామాజిక సేవలు అందించడం అభినందనీయం!!

### తెలంగాణ రాష్ట్ర ఫ్రీడమ్ ఫైటర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఉన్నం వెంకయ్య వెల్లడి

*నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*

సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకే పరిమితం కాకుండా విస్తృతమైన సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతుండటం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఫ్రీడమ్ ఫైటర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఉన్నం వెంకయ్య, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షులు గెల్లా జగన్మోహన్ మోహన్ రావు, సత్యసాయి సేవా సమితి చైర్మన్ గెల్లా వెంకటరమణగుప్తా వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు ఎంజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతక్కి వెంకట రత్నం, రాజ్యలక్ష్మి మ్ర కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఉన్న వెంకయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు ఆధ్వర్యంలో సిపిఐ(ఎం) కార్యాలయంలో గత మూడు సంవత్సరాలకు పైగా నెల నెల వైద్య శిబిరం, మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం, యువతకు కంప్యూటర్ శిక్షణ కేంద్రం వంటి సేవా కార్యక్రమాలతో పేదలకు అండగా నిలవడం, వారి అభివృద్ధికి దోహదపడటం సంతోషకరమన్నారు. ఎన్ జి ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను మరింత



విస్తృపరచాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కె.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, ఏటుకూరి వెంకటరామారావు, వల్లంచెట్ల భాస్కరరావు, చెరువు నరసింహారావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, కొంగర నారాయణరావు, మాటూరి శేషగిరిరావు, దండా సూర్యనారాయణ, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, మందడపు శ్రీనివాసరావు, మంకెనపల్లి!! నరసింహారావు, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, దేగల వెంకటేశ్వరరావు,సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.




## పేకాట స్థావరంపై పోలీసుల దాడి - ఆరుగురు పై కేసులు నమోదు

*ముదిగొండ ప్రభాతవార్త*

ముదిగొండ మండలం పమ్మి గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు శనివారం ఆకస్మికంగా దాడులు చేశారు. ఈ దాడుల్లో ఆరుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి పేక ముక్కలు మరియు రూ. 7,350 నగదును స్వాధీనం చేసుకున్నారు.అదుపులోకి తీసుకున్న వారిలో బూర వెంకటేశ్వర్లు, కన్నోజు భద్రయ్య, మేడ వెంకన్న, అమరగొని వెంకటనారాయణ, అమరగొని రామనాధం, చిర్రా మహేష్ ఉన్నారు.ఇన్స్పెక్టర్ మురళి ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై అశోక్ తెలిపారు. అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## ఎన్యుమరేటర్ల నియామకంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన వారికి ప్రాధాన్యత కల్పించాలి

**కుటుంబ సర్వే పారితోషికమును ఉపాధ్యాయులకు సత్వరమే చెల్లించాలి**

**టి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం**

*కామేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*

జన గణన ఎన్యుమరేటర్ల నియామకంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఉపా ధ్యాయులకు ప్రాధాన్యత ఇవ్వాలని టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.లింగ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి. సీతారాం



కోరారు.మండల శాఖ ఆధ్వర్యం లో ఈ మేరకు తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ ను గురువారం కలిసి లిఖితపూర్వకంగా విన్నవించారు.202627 సంవత్సరంలో చేపట్టబోయే జనగణన సర్వే చేయడానికి ఎన్యుమరేటర్లు గా నియమించడానికి, 2024 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కు టుంబ సర్వే కార్యక్రమాన్ని విజయవం తంగా పూర్తి చేసిన ఉపాధ్యాయులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.దీం తో తాసిల్దార్ సానుకూలంగా స్పందించా రు.సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉపాధ్యా యులకు పారితోషికం చెల్లించాలని ఎంపీడీఓ జి.రవీందర్ ను కోరారు.దీంతో ఆయన స్పందించి జిల్లా కలెక్టర్ ద్వారాప్రభుత్వానికి విన్నవించడం జరుగుతుం దని తెలిపారు.డిప్యూటీ తాసిల్దార్ రఫీ ని కూడా కలసి వారు విన్నవిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్ష, కార్యదర్శులు జె.దేవా సింగ్, బి.దత్తు,మండల కోశాధికారి ఏ. రాము,నాయకులు ఎల్.శంకర్,బి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక ప్రభుత్వం పై పోరాటం తప్పదు

**బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ కుమార్ వెల్లడి**

*నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*


రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పై క్షేత్ర స్థాయిలో ఉద్యమ పోరాటాలు చేయక తప్పదని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ కుమార్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చావా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చారని అధికారం లోకి వచ్చిన తరువాత రైతులను విస్మరించారని ఆయన విమర్శించారు. పంటలు చేతికొచ్చినప్పటికీ విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాలు లేక రైతులు అవస్థలు పడుతున్నారని అన్నారు. దళారులు రైతులు వద్ద వారికి ఇష్టం వచ్చిన ధరలకు కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ధాన్యంకు బోనస్ తరహా లోనే చెరుకు, మొక్కజొన్న పంటలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతు సమస్యలు పరిష్కరించకుంటే వారి ఆగ్రహంకు గురికాక తప్పదని హెచ్చరించారు. రైతాంగం వ్యతిరేక విధానాలు ను నిరసిస్తూ దశల వారీగా ఉద్యమాలకు కార్యచరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ, బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు తదితరులుపాల్గొన్నారు.



## ఇటుక బట్టీలకు నోటీసులు అందజేత

దుమ్ముగూడెం ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామంలో ఉన్న ఇటుక బట్టీల యజమానులకు గ్రామపంచాయతీ సర్పంచ్ పర్శిక తులసమ్మ పలువురు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి రవి గురువారం నోటీసులు అందజేశారు ఇటుక బట్టీల వల్ల కాలుష్యం పెరుగుతుందని దీంతో పలువురు ములకపాడు గ్రామస్తులు దుమ్మి దూళి బూడిదతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు మండలంలో అనుమతులు లేని ఇటుక బట్టీలపై అధికారులు చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.




## నేత్రపర్వంగా ఎదుర్కోలు ఉత్సవం

### - ఆహ్లాదకరంగా మాలికా పరివర్తనం

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:** భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసంతపక్ష ప్రయుక్త సవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి గురువారం రాత్రి సంప్రదాయ రీతిలో సాగింది. తొలుత శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవ మూర్తులను వివిధ పుష్పాలతో శోభాయమానంగా అలంకరణ చేశారు. ఉత్సవ విగ్రహాలను పల్లకిపై కొలువు తీర్చి ప్రధాన ఆలయం నుంచి మంగళ వాయిద్యాల మధ్య భక్తుల జయ జయ ధ్వానాలతో మిథిల స్టేడియం ముఖద్వారం వద్దకు తీసుకొచ్చారు. వైకుంఠ ద్వారం వద్ద రామచంద్రున్ని మిథిలా స్టేడియం ద్వారం వైపు సీతమ్మ తల్లిని ఎదురెదురుగా ఆసీనులను చేశారు. ఈ సమయంలో ఆయోధ్య నుంచి రాముడు, మిథిల నుంచి సీతమ్మ తల్లి వచ్చినట్లుగా, సీత మ్మను మించిన వదువు ఈ లోకంలో మరొకరు లేరని వర్ణించారు. సీతారాముల గణగణాలను, సౌందర్యాన్ని, వంశ గౌరవాన్ని, ప్రతిభను ఒకరికి మరొకరు తీసిపోనట్లుగా వర్ణించి ఎంతో ఆసక్తికరంగా వైదిక బృందం నిర్వహిం చారు. భక్తులు వారి వర్ణనలకు అనుగుణంగా కరతాళ ధ్వనులతో ఎంతో ఆసక్తిగా ఆద్యంతం తిలకించారు. వర్ణన కార్యక్రమం పరి పూర్ణమైన తరువాత రామయ్య సీతమ్మల తరపున, సన్నాయి మంగళ వాయిద్యాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ మాలా పరి వర్తన కార్యక్రమాన్ని ఆహ్లాదకరంగా నిర్వహించారు. ఈ సమయంలో భక్తుల కరతాళ ధ్వనులు అంబరాన్ని అంటాయి. అనంతరం సీతారామచంద్రులను పక్క పక్కన ఆసీనులను చేసి ప్రత్యేక హారతిని సమర్పించారు.ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. అలాగే చిన జీయర్ స్వామి తరపున దేవ నాద జీయర్ స్వామి పట్టు వస్త్రాలను సమర్పించారు. చివరగా శ్రీ సీతారామచంద్రస్వా మిని తిరువీధి సేవకుమేళతా ళాలతో తీసుకెళ్లారు.

## నేటి నుంచి శ్రీరామ పునర్వసు దీక్షలు

భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త: భ ద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం నుంచి శ్రీరామ పునర్వసు దీక్ష ప్రారంభం కానుంది. ఆలయంలోని భద్రుని కోవెలలో సాయంత్రం 6.30 నుంచి దీక్షధారణ కార్యక్రమంను వైదిక బృందం ప్రారంభించనున్నారు. ప్రతి ఏటా శ్రీరామనవమి సీతారాముల కల్యాణం అనంతరం దీక్షలను భక్తులు స్వీకరిస్తుంటారు. సకల అరిష్టా లను తొలగించి సర్వాభిష్టాలను ప్రసాదించే శ్రీరామ పున ర్వసును పురస్కరించుకొని అధిక శాతం మంది భక్తులు స్వీకరిస్తారు. 27 రోజుల పాటు దీక్ష కొనసాగి, ఏప్రిల్ 23న దీక్షా విరమణను శ్రీరామ దీక్షి తులు విరమించనున్నారు. అలాగే ఏప్రిల్ 24న శ్రీరామ దీక్షి తుల కోసం శ్రీరామ పట్టాభిషేకాన్ని నిర్వహిస్తారు. ఈ దీక్షను ఎవరైనా వారికి సమీపంలో ఉన్న రామాలయాల్లో స్వీకరించి విరమణకు మాత్రం భద్రాచలం వస్తుంటారు.

## కాంట్రాక్టు కార్మిక సంఘాల దీక్షా శిబిరం భగ్నం

### - రాత్రికి రాత్రే కూల్చివేసిన వైనం

### - ఉదయం ఐటీసీ ఎదుట జేఏసీ నేతల నిరసన

**సారపాక ప్రభాతవార్త:** 13వ వేతన ఒప్పందం పెండింగ్ సమస్యలు పరిష్కరించడంతో పాటు 14వ వేతన ఒప్పందం కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీతో కలిసి చేయాలనే డిమాండ్తో గత మూడు రోజుల క్రితం రిలేనిరాహారదీక్షా శిబిరాన్ని చేపట్టారు. బుధవారం రాత్రి 9 గంటలు దాటాక ఐటీసీ వత్తిడితో పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది సహాయంతో దీక్షా శిబిరాన్ని కూల్చివేశారని, ఆయా కార్మిక సంఘాల జెండాలను చెల్లాచెదురుగా పడేశారని జేఏసీ సంఘాల నేతలు గురువారం ఉదయం ఐటీసీ ఎదుట భారీ ఎత్తున కాంట్రాక్టు కార్మికులతో కలిసి నిరసన చేపట్టారు. ఉదయం ఏ షిఫ్ట్, జనరల్ షిఫ్ట్ సమయాల్లో గంట పాటు కార్మికులు నిరసన తెలిపారు. అనంతరం జరిగిన గేటు మీటింగ్లో కాంట్రాక్టు కార్మిక జేఏసీ సంఘం కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కోకన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, యాకూబ్పాషాలు కార్మికులనుద్దేశించి మాట్లాడారు. దీక్షా శిబిరం ఏర్పాటు చేసిన తర్వాత శ్రీరామనవమి పర్వదినం నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన భద్రాచలంలో ఉండటంతో పోలీసు శాఖ కార్మిక జేఏసీకి శిబిరాన్ని తొలగించాలని చెప్పినా ఆ సమయంలో జేఏసీ నాయకులు మాత్రం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని చెప్పినప్పటికీ ఐటీసీ యాజమాన్య వత్తిడితో పోలీసులు తమ దీక్షా శిబిరాన్ని భగ్నం చేశారని ఆరోపించారు. తమ హక్కులు సాధించుకోవడానికి, సమస్యలు పరిష్కరించుకోవడానికి ఎంతటి న్యాయ పోరాటమైనా చేస్తామని, శ్రీరామనవమి తర్వాత దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసి ఐటీసీ యాజమాన్యంతో మరోసారి పోరాడేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కాంట్రాక్టు కార్మికులు సైతం జేఏసీకి కట్టుబడి ఉంటూ పోరాటంలో కలిసి రావడం జరుగుతుందని, కార్మికుల స్ఫూర్తితో సమస్యలు, హక్కులు సాధించుకునేందుకు ముందడుగు వేస్తామని యాజమాన్య పోకడను హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ మెంబర్లు వర్జగొండ వీరన్న, సింగారపు సతీష్, కదల వెంకటరెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, మేకల శేషమ్మ, రామశెట్టి లక్ష్మి, వీరంరెడ్డి సీతారామిరెడ్డి, కాంట్రాక్టు కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## గ్యాస్ కంపెనీ ఎదుట సిపిఎం ఆందోళన

భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త:



భద్రాచలంలో ఏర్పడుతున్న గ్యాస్ కొరతపై అధికారులు స్పందించి పట్టణవాసులకు, హోటల్ నిర్వాహకులకు గ్యాస్ను సకాలంలో సరఫరా చేయాలని కోరుతూ గురువారం సిపిఎం హెచ్పీ గ్యాస్ కంపెనీ ముందు ఆందోళన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ గ్యాస్ అందరికీ ఇవ్వాలని శ్రీరామనవమి సందర్భంగా అనేకమంది చిరు వ్యాపారులు గ్యాస్ లేక వ్యాపారాలు హోటల్స్ బందు పెట్టారని అన్నారు. వెంటనే కమర్షియల్ గ్యాస్ వ్యాపారులకు హోటల్స్ వారికి సరఫరాచేయాలని అదేవిధంగా గృహ వినియోగదారులు కూడా పండగ సందర్భంగా అనేకమంది బంధువులు ఇళ్లకు వస్తున్న నేపథ్యంలో గ్యాస్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారందరికీ తక్షణమే గ్యాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శ్రీరామనవమి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో భద్రాచలం ప్రత్యేకంగా గుర్తించి అదనపు గ్యాస్ సిలిండర్ లను అధికారులు సప్లై చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జోక్యం చేసుకొని రాష్ట్రంలో గ్యాస్ కొరతని నివారించాలని కోరారు. సిపిఎం ఆందోళనతో దిగివచ్చిన భద్రాద్రి గ్యాస్ యాజమాన్యం నాయకులతో చర్చించి మధ్యాహ్నం నుంచి వినియోగదారులకు, హోటల్ యజమానులకు గ్యాస్ సరఫరా చేస్తామని కార్యాలయం వద్దకు వచ్చిన వినియోగదారుల వివరాలను నమోదు చేసుకున్నారు. గ్యాస్ యాజమాన్యం ఇచ్చిన హామీతో ఆందోళన విరమించారు. ఈ ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట్రామారావు, పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు, ఎస్కె ఫిరోజ్, ఎస్ భూపేందర్, సీనియర్ నాయకులు ఎంవీఎస్ నారాయణ, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర, రవి పాల్గొన్నారు.

## గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి

### - రాష్ట్ర స్పీకర్కు సేవలాల్ సేన వినతి

సారపాక, ప్రభాతవార్త : గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బాణోత్ హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ నాయక్ మాట్లాడుతూ ...తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్లలో ప్రకటించిన ఎస్టీ డిక్లరేషన్లో గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, మరియు వాటిని అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు. అదేవిధంగా శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ గౌరవార్థం జయంతి నిధులుగా రూ. 2.5 కోట్లు వెంటనే విడుదల చేయాలని,హైదరాబాద్లో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని,సేవాలాల్ ట్రైబల్ మ్యూజియం స్థాపించాలని,తండా పంచాయతీల అభివృద్ధిప్రతి తండా పంచాయతీకి రూ. 25 లక్షలు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా తదితర అంశాలపై వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి జర్పుల లాలు ప్రసాద్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి, సుమన్ నాయక్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జవహర్లాల్ నాయక్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ నాయక్, విద్యార్థి సేన వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్,నిజం కాలేజ్ అధ్యక్షులు అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు: ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాచలం ప్రభాతవార్త:** నేడు జరగనున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం,శనివారం జరగనున్న పట్టాభిషేకం మహోత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్రత్యేక బృందాలతో పటిష్టమైన నిఘా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.సుమారుగా రెండు వేల మంది పోలీసులతో ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భక్తుల కొరకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ మరియు ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు.భద్రాచలం పట్టణం మొత్తం డ్రోన్ కెమెరాలు,సీసీటీవీ లతో నిరంతర పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు.భద్రాచల పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు ఈ రెండు రోజులపాటు పోలీసు వారు విధించే ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.



# ఏజెన్సీ నియోజకవర్గాల నిరక్ష్యం ఎమ్మెల్యేలు సాగు నీరు కోసం గళం విప్పాలి

## జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు కొండె బోయిన

కారేపల్లి మార్చి 26 ప్రభాతవార్త

ఏజెన్సీ నియోజకవర్గాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిరక్ష ఖ్ల వహిస్తుందని సాగునీరు కోసం వైరా, ఇల్లందు ఎమ్మెల్యేలు అసెంబ్లీలో తమ గళం ఇవ్వాలని సొంత నియోజకవర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గిరిజన నియోజకవర్గాలకు అన్యాయం చేస్తున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల భూమి కి సాగు నీరు అందించే సీతారామ ప్రాజెక్టు పూర్తిచేయాలి అందుకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కారేపల్లి క్రాస్ రోడ్లో తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా ముగ్గురు మంత్రులు తమ సొంత నియోజకవర్గ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తు గిరిజన నియోజకవర్గాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు .తెలంగాణ ప్రభుత్వం 202627 ఆర్థిక సంవత్సరం కు శాసనసభ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా కు తగిన ప్రాధాన్యత కల్పించలేదని అన్నారు. ఏడు లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందించే సామర్థం ఉన్న సీతారామ ప్రాజెక్టు మిగిలిన పనుల కు 9000 కోట్ల రూపాయలు అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 336 కోట్ల రూపాయలు నిధులు కేటాయింపులు చేయుడం పై ముగ్గురు మంత్రులు భాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.గోదావరి నది పై సీతమ్మ బ్యారేజి నిర్మాణం పూర్తి చేయకుండా సాగు నీరు 2026 ఆగస్టు 15 నాటికి అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైరా రైతు సభలో ప్రకటించారు అని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేసిన పనులు ఆధారంగా నీరు కొని ప్రాంతాలకు అందించే ప్రయత్నం తప్ప , పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేసే పనులు పూర్తి చేయడం లేదని అన్నారు, కారేపల్లి, కామేపల్లి రెండు మండలాల్లో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి సాగు నీటి వనరులు కల్పించలేదు అన్నారు, బుగ్గ వాగు మీద విశ్వనాథపల్లి వద్ద రాజ్య సభ మాజీ సభ్యులు యల్లమంచిలి రాధాకృష్ణ మూర్తి నిధులు నుంచి ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ పనిచేయక పోయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని అన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి అయిన ప్రధాన కాలువలు ఆధారంగా కామేపల్లి, కారేపల్లి మండలాల్లో భూములకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు విద్యా, వైద్య రంగాలకు నిధులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండె బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ భీమా పథకం కుటుంబ సభ్యులు అందరికీ వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు, ఇండ్ల స్థలాలు లేని పేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అందుకు అవసరమైన నిధులు బడ్జెట్ లో కేటాయించాలని కోరారు. లోపభూయిష్టంగా ఉన్న విద్యా విధానం మూలంగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విద్యా విధానాన్ని అన్ని స్థాయిల్లో సంస్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సినీయర్ నాయకులు ఇంజం నాగభూషణం, సిఐటియు జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర, బాదావత్ శ్రీనివాసరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు ముళ్ళ ఏకాంబరం, పాసిన్ని నాగేశ్వరరావు, కేసాగని ఉపేందర్, ఏడుకొండలు ,రాంబాబు, విశ్వనాథ పల్లి ఉపసర్పంచ్ ధన్నం, సైదులు నిర్వాసితుల సంఘం నాయకులు షరిఫ్, సంగెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# ఈ వరద నీటికి దారేది?

**హామీలకి పరిమితి మైన అధికారుల**

**తీరురోడ్లపై కొచ్చిన రాంపులునిధులు**

**మంజూరైన ప్రారంభం కాని పనులు**

**పంచాయితీ పట్టించుకోదా!**

**శాశ్వత పరిష్కారం కోసం బాధిత కుటుంబాలు నిరీక్ష**

కారేపల్లి మార్చి మార్చి 26 ప్రభాతవార్త

నిధులు మంజూరు అయ్యాయని స్వయంగా అధికారులే తెలిపిన ఇప్పటివరకు ఎలాంటి మరమ్మత్తు పనులు ప్రారంభించకపోవడంతో బాధిత కుటుంబాలు అనేక అగచాట్లు పడుతున్నారు. చిన్నపాటి వర్షం వచ్చిన రహదారిపై మూడు అడుగులకు పైగా వరద డ్రైనేజీ నీరు ఉండాల్సిన పరిస్థితి నెలకొనడం షరా మామూలే!ఇటీవల నాలుగు రోజుల క్రితం ఈ ప్రాంతంలో పడిన మోస్తారు వర్షానికి రహదారి మార్గంపై రెండు అడుగులకు పైగా వరద నీరు చేరుకుంది. వేసవికాలంలోనే వచ్చిన ఈ వర్షానికే ఇలా ఉంటే వర్షాకాలం వస్తే ఈ ప్రాంతం ఎలా ఉంటుందో స్థానిక ప్రజలకే అర్థమవుతుంది. పరిస్థితిని సమీక్షి ంచిన జిల్లా అధికారులు 16 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపి రెండు నెలల క్రితం మండల పరిషత్ నిధులతో నాలుగు లక్షల వ్యయంతో పనులు ప్రారంభమవుతాయని ప్రకటించిన మండల అధికారులు ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభం కాలేదుప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే వరదనీటిలో నాలుగు గృహాలు మునిగిపోవాల్సిందే. సంవత్సరాలు తరబడి ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీ మండల అధికారులు పట్టించుకోకపోవడం తో వరద నీటి సమస్య మరింత జటిలంగా మారింది.ఇటీవల ఈ ప్రాంతానికి సంబంధిత ఈ ఈ సందర్శించి పరిశీలించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విచారకరం. ఇలా ఉంటే ప్రధాన రహదారి మార్గంలో రహదారుల పైకి ఇండ్ల యజమానులు రాంపులు కట్టడం ప్రధాన సమస్యగా మారింది. రహదారుల పర్యవేక్షణ గ్రామపంచాయతీ పట్టించుకోకపోవడంతో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.ఇది చెరువు కాదు మాదారం ప్రధాన రహదారి మార్గంలో భారీ వర్షానికి రహదారిపై నుంచి పోయిన వరద నీరు. రహదారుల నిర్మాణం చేసినప్పుడు అస్తవ్యస్తంగా డ్రైనేజీలో నిర్మాణం చేపట్టడంతో స్వల్ప వర్షం వచ్చిన వరద నీటితో రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. . సింగరేణి మండలం మాదారం గ్రామంలో కురిసిన భారీ వర్షానికి మాదారం గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కనే రెండు ఇళ్లలో భారీగా వరద నీరు ప్రవేశించింది. ఈ వరద నీరు ఎటు వెళ్లే మార్గం లేక రహదారిపైనే మూడు అడుగుల లోతు నీళ్లు నిలిచాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం మాదారం గ్రామంలో ప్రధాన రహదారి మార్గము నందు రైస్ మిల్లు సమీపంలో భారీ వరద నీరు నిండుకోవడంతో రహదారిపైనే మూడు అడుగులకు పైగా వరద నీరు చేరుకుంది . అదేవిధంగా రహదారి ప్రక్క గల గృహ యజమానులు రాంపుల్లాగా రోడ్లమీద నిర్మాణాలు చేపట్టటం ప్రధాన సమస్యల మారింది. దీంతో వాహనాలకు వరద నీరు పోవటానికి మార్గం లేకుండా పోతుంది. ఇది ఇలా ఉంటే వరద ప్రభావంతో డ్రైనేజ్ ప్రక్కనే గల తాటి ఎర్రమ్మ ఇంట్లో మూడు అడుగులకు పైగా వరద నీరు నిండుకోవడంతో ఇల్లు పూర్తిగా జలసంద్రమైంది. ఇటీవల పంచాయతీ సిబ్బంది తాత్కాలికంగా విద్యుత్ మోటార్ తో వరద నీరు తొలగించే ప్రక్రియ చేపట్టారు. అయితే విద్యుత్తు లేకపోతే నీరు తొలగించే అవకాశం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ మార్గంలో స్వల్ప వర్షం కురిసిన రహదారిపైనే నీరు ఉంటుంది. అయితే గతంలో రహదారి నిర్మాణం చేపట్టినప్పుడు డ్రైనేజీ ఏర్పాటు లోపభూయిష్టంగా ఉండటంతో మురికి నీరు సైతం దిగువ ప్రాంతాల్లో నిలవ ఉంటుంది. ఇదే రహదారి మార్గంలో రెండు ప్రాంతాల్లో వరద నీరు రహదారిపై ఉండటంతో స్థానిక ప్రజలు వర్షం వస్తే నానా ఇబ్బందులు పడటం పరిపాటయింది. గ్రామ పంచాయతీ తాత్కాలిక పనులు చేపట్టకుండా శాశ్వతంగా వరద నీరు దిగువ ప్రాంతానికి వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# తాగునీటి సమస్యలపై మున్సిపాలిటీ సిబ్బందితో చర్చించిన కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య

వైరా టౌన్ మార్చి 26 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని తల్లాడ రోడ్డు గంధం టవర్స్ పక్కన డ్రైన్ నిర్మాణ పనుల్లో 8వ వార్డుకు తాగునీరు సరఫరా అయ్యే పైపు పగిలిపోవటంతో తాగునీరు సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరించేందుకు సదరు కాంట్రాక్టర్ అధికారులతో మాట్లాడి సమస్యను చర్చించి వెంటనే పరిష్కరించాలని కౌన్సిలర్ చిలక కోటయ్య ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా బంకు కాలనీలో ట్యాంకు నీరు పొర్లి పోతున్న సమస్యను ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకురావడంతో.తిరిగి ఆ సమస్య పనరావతం కావద్దని.తాగునీరు విడుదల చేసే సిబ్బందికి కౌన్సిలర్ చిలక చిన్నకోటయ్య ఆదేశించారు.

# అచీవర్స్ లో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో శ్రీరామనవమి సందర్భంగా గురువారం ముందస్తు శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు,



ప్రిన్సిపాల్ సి.హెచ్ . పల్లవి సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.విద్యార్థిని విద్యార్థులు ఉపన్యాసాలు,పద్యాలతో శ్రీరామనవమి విశిష్టతను తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సంపూర్ణ రామాయణం నాటిక అలనాటి రామాయణం నేడు కనుల ముందు అనే విధంగా కళ్లకు కట్టినట్లు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమన్నారు.సంస్కృతి, సంప్రదాయాలు ముందు తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ పల్లవి మాట్లాడుతూ రామాయణం విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# యూరియా యాప్ వద్దన్న రైతులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

యూరియా బస్తాల కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన యూరియా యాప్ మాకు వద్దంటూ, చదువుకోని మాకు తిప్పలు అవుతుందని రైతులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ సమావేశం గురువారం సంఘం ఆవరణలో జరిగింది. సొసైటీ ప్రత్యేక అధికారి వెంకట శివ నాగేంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. యూరియా కొరత, అప్ ద్వారా బుకింగ్ పైన రైతులు మాట్లాడారు. ఆరు శాతం డివిడెండ్ బోనస్ పంపిణీ చేయాలని, తనఖా పెట్టిన రుణాలు ఇవ్వాలని తీర్మానం చేశారు. రైతుల ద్వారా ఎన్నిక జరిపి పాలకవర్గంను ఎన్నుకోవాలని, నామినేట్ ద్వారా వద్దని రైతులు తెలిపారు. జమ ఖర్చులను చదివి వినిపించి సభ్యుల సమక్షంలో ఆమోదం పొందారు. పోరంప్లాఠశాలకు విద్యా నిధి ఇవ్వాలని నిర్ణయించారు. సమావేశంలో సభ్యుల చేసిన తీర్మానం మేరకు బోనస్ పంపిణీ, మార్టేజ్ రుణాల చెల్లింపులు చేస్తామని ప్రత్యేక అధికారి వెంకట శివ నాగేంద్ర రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి జలాలుద్దీన్ అక్బర్, పోరండ్ల సర్పంచ్ ఆశోద శ్రీనివాస్, సంఘం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి స్వామి రెడ్డి, ముసుకు మోహన్ రెడ్డి, ఎస్ఎల్ గౌడ్, ఇంచార్జీ సీఈవో శ్రీనివాస్, సంఘం మాజీ డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.



# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి.

**ఎస్ఐ తిరుపతి.**

బయ్యారం,ప్రభాత వార్త,

మార్చి 26.ఈ నెల 28న జరగనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ తిరుపతి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బయ్యారం మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ఒక మంచి అవకాశం లభించిందని,ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా రాజీ పడదగ్గ కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ఎస్ఐ తిరుపతి కోరారు



# చెంగల గురునాథంను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 26:**
మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి చెంగల గురునాథం కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్దనే ఆయన విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ గురువారం కాకర్ల గ్రామంలోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి వివరాలను తెలుసుకొని గురునాథంతో పాటు ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు తగరం నరసింహ, జాతీయ నాయకులు వేపూరి వెంకటేశ్వరావు మాదిగ, జిల్లా ఇంచార్జి ములకలపల్లి రవి మాదిగ, నాయకులు కొత్తపల్లి సోమయ్య, ఇసంపల్లి కృష్ణ, దేపంగి రమణయ్య, రాయల శ్రీహరి, సలిగంటి బాబు,



దాసరి శ్రీనివాస్, దాసరి సారధి, దిబ్బెందుల సాయి కుమార్, మోదుగు ఆదాం, మోదుగు ప్రభాకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో వృద్ధుడికి గాయాలు...

**- కుటుంబ సభ్యులు అప్రమత్తం కావడంతో ప్రాణాలతో బయటపడ్డ సత్యం..**

**- కోతులు పడుతున్నామంటూ పాలకవర్గం ఫోటోలకు ఫోజులిస్తూ వాట్సాప్ గ్రూపులో పోస్టు పెడుతున్న పాలకవర్గం...**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలం చంద్రుగొండ



గ్రామపంచాయతీలో రోజురోజుకు వానర సైన్యం ఎక్కువ అయి మనుషులపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి గురువారం మండల కేంద్రంలోని జూలూరుపాడు వెళ్లే రోడ్డు వెంట ఉన్న దడగల సత్యం అనే 80 ఏళ్ల వృద్ధుడిపై వానరుసైన్యం దాడి చేసి గాయపరిచిన ఘటన చోటు చేసుకున్నది సత్యం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం రోజు మాదిరిగానే తన ఇంట్లో ఉన్న మామిడి చెట్టు కి గురువారం ఉదయం ఏడు గంటల సమయంలో సత్యం కాపుల కాస్తున్న క్రమంలో అటుగా వచ్చిన వానర సైన్యం లో ఓ పిల్ల కోతి చెట్టుకు ఏర్పాటు చేసిన వలలో చిక్కుకొని. అరవగా అక్కడే ఉన్న సత్యం పై పదుల సంఖ్యలో కోతులు దాడి చేయగా సత్యం కాళ్లపై వీపుపై గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు చుట్టు ప్రక్కల వారు కర్రలతో కోతులను తరిమేడంతో సత్యం ప్రాణాలతో బయటపడినారు వెంటనే స్థానిక ఆరోగ్య కేంద్రానికి సత్యాన్ని తరలించి వైద్యం అందించారు సత్యము పై కోతుల దాడికి కారణమైన పదేళ్లుగా పెంచిన మామిడి చెట్టును నిర్ధాక్షణంగా నరికి వేశారు ఎంతో ముచ్చటగా చిన్న మొక్క నుండి పెంచి పెద్ద చేసి తీర. కాయలు కాస్తుండగా కోతులు వలన పచ్చటి చెట్టును నరికి వెయ్యవలసి వచ్చిందని వృద్ధుడు సత్యం కన్నీటి పర్యంతమైనాడు గ్రామపంచాయతీ పాలకవర్గం సరిగా పట్టించుకోకపోవడంవల్లనే కోతులు మళ్లీ పెరిగి పోతున్నాయి ...మొన్న





జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే కోతులు లేని గ్రామపంచాయతీగా చేస్తానని ఊదరగొట్టి ...... ఉట్టి మాటలు చెప్పి తీరా సర్పంచ్ కాగానే గ్రామ ప్రజలను నమ్మించేందుకు కొన్ని రోజులు కోతులు పట్టే బోన్లు వద్ద ఫోటోలు ఫోజులిస్తూ వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయడం తప్ప పూర్తిస్థాయిలో కోతులను పట్టడం లో పాలకవర్గం విఫలమై కొన్ని రోజులకే ముఖం సాటేసినారు అంటూ సత్యం కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతుల దాడీల నుండి గ్రామ ప్రజలను కాపాడాలని ముక్తకంఠముతో చంద్రుగొండ గ్రామపంచాయతీ ప్రజలు కోరుచున్నారు...

**- ఇది ఇలా ఉండగా....**

కోతులు పడుతున్నామని వంకతో పంచాయితీ ఖజానాపై కన్నేసి కాజేసే పనిలో పాలకవర్గంలో కొందరు నిమగ్నమై. కోతులు పట్టేందుకు ఓ వ్యక్తి పేరుని నమోదు చేసి వృధాగా నిధులు డ్రా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం...

**- భార్య సర్పంచ్ భర్త పెత్తనం......**

గ్రామపంచాయతీ సర్పంచ్ గా పరిపాలన చేయవలసిన పంచాయతీ సర్పంచ్ తన భర్తతో అన్ని కార్యకలాపాలు చేపట్టడంపై పాలకవర్గం మొత్తం అసంతృప్తితో ఉన్నారు పంచాయితీ పరిపాలన గాడిలో పడాలి అంటే పంచాయతీ పాలకవర్గంలో సర్పంచ్ కాకుండా ఆమె భర్త జోక్యం చేసుకోకూడదు అలా కాకుండా తను చేస్తున్న ఉద్యోగాన్ని పక్కనబెట్టి పంచాయితీపై పెత్తనం చేస్తే ఒంటె ద్దు పోకడ పోతున్న బడి పంతులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసే అందుకు పాలకవర్గంతో పాటు గ్రామస్తులు కొందరు పూర్తి ఆధారాలతో కలెక్టర్కు నివేదిక తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.




## నేడే రాములోరి కళ్యాణం...

**- ఘనంగా పసుపు కొట్టి తలంబ్రాలు కలిపే కార్యక్రమం**

**పాల్వంచ టౌన్, మార్చి 26 ప్రభాతవార్త:**





పాల్వంచ శాస్త్రిరోడ్‌లోని సీతారామస్వామి వారి కళ్యాణం కోసం శ్రీ సీతారాముల వారి సేవాదళ్ సభ్యులచే ఆలయ వేద పండితులు వంశీ ఆచార్యులు ఆధ్వర్యంలో గురువారం పసుపు కొట్టి తలంబ్రాలు కలిపే కార్యక్రమాన్ని గుడిలో ప్రారంభించారు. శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవిపేతంగా జరుపనున్నారు. ప్రతి సంవత్సరం కూడా పదివేల మందికి పైగా ఈ కళ్యాణాన్ని తిలకించడానికి వస్తారు. వచ్చిన భక్తులకి ఏ లోటు పాట్లు లేకుండా మంచినీళ్లు, తీర్థ ప్రసాదాం అన్నప్రసారము అన్ని కూడా భక్తులకు ఇబ్బంది కలగకుండా దేవస్థానం, వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమమునకు పర్యవేక్షణ ఈవో రజిని కుమారి, కొత్త వెంకటేశ్వరరావు చలవాది ప్రకాష్, గూడెపు శ్రీనివాస్, దోమల కిషోర్ లక్ష్మీ మ్రపతి, ఆలయ సిబ్బంది



కాశి, శివ, నరసమ్మ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షి స్తున్నారు.

## క్రీడా పాఠశాలలలో అడ్మిషన్ల కోసం తుది ఎంపికలు

**పాల్వంచ, మార్చి 26 ప్రభాతవార్త:**



ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, డిప్యూటీ డైరెక్టర్ జి. అశోక్ ఆదేశాల మేరకు క్రీడా పాఠశాలలలో అడ్మిషన్ల కోసం ఈనెల 28న తుది ఎంపికలు నిర్వహించబడునని క్రీడల అధికారి బొల్లి గోపాలరావు తెలిపారు. ఐటీడీఏ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లా కలిపి ఎంపికలు ఉంటాయని, ఈనెల 28న బాలురకు తుది ఎంపికలు క్రీడా పాఠశాల, కిన్నెరసాని లో ఉంటాయని, 30న బాలికలకు తుది ఎంపికలు క్రీడా పాఠశాల, కాచినపల్లి లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాలల ఉపాధ్యాయులు గమనించి, ఎంపికైన విద్యార్థులను ఉదయం 8:00 గంటల లోపు సంబంధిత కేంద్రాలకు తీసుకురావాలని కోరారు.

## నేడు జరిగే నవమి వేడుకలకు ముస్తాబవుతున్న దేవాలయాలు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**
నేడు జరిగే సీతారామ కళ్యాణం మహోత్సవ సందర్భంగా మండలంలో ఉన్న దేవాలయాలను ఆలయ కమిటీ సభ్యులు ముస్తాబ్ చేస్తున్నారు గురువారం చంద్రుగొండ మండలం గాను పాడు గ్రామం లో ఉన్న భక్తాంజనేయ దేవాలయంలో నవమి ఏర్పాట్లను ముమ్మరంగా చేపట్టారు ఆలయం ఎదుట చలవ పందిళ్ళతోపాటు భక్తులకు స్వామి కళ్యాణాన్ని తిలకించే అందుకు వీలుగా నిర్వాహకులు అన్ని



ఏర్పాట్లు చేపడుతున్నారు అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో



ఉన్న ఆలయాల్లో నవమి వేడుకల పనిలో భక్తులు నిమగ్నమైనారు.

## స్థానిక షైన్ హై స్కూల్‌లో ముందస్తు శ్రీరామనవమి వేడుకలు...

**బోనకల్, ప్రభాతవార్త:** స్థానిక షైన్ హై స్కూల్ లో ముందస్తు శ్రీరామ



నవమి వేడుకలు చాలా ఘనంగా జరిగాయి..చిన్నారుల సంప్రదాయ



వస్త్రధారణ పాఠశాల వాతావరణాన్ని పండుగ వేదికగా మార్చింది.పానకం, వడపప్పు మరియు పులిహోర తయారు చేసి పిల్లలకు పంచారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా మాట్లాడుతూ శ్రీరాముడి గొప్పతనాన్ని మరియు శ్రీరామ నవమి ప్రత్యేకతను వివరించారు..ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా,డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు..




## మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్నల కొనుగోలు చేయాలి

**- తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా**

ముదిగొండ ప్రభాతవార్త: ముదిగొండ మండలంలో మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్నల కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మాట్లాడుతూ, ప్రభుత్వం విధించిన 25 క్వింటాల పరిమితిని వెంటనే తొలగించాలని కోరారు. రైతులు పండించిన మొక్కజొన్నలకు సరైన ధర లభించాలంటే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ కళ్యాణి కు అందజేశారు.ఈ



కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు కందుల భాస్కరరావు, కార్యదర్శి కోలేటి ఉపేందర్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య, సిపిఎం నాయకులు టీఎస్ కళ్యాణ్, మంకెన దామోదర్, పయ్యావుల పుల్లయ్య, మెట్టెల సతీష్, చెరుకూరి ఉపేందర్, రైతు సంఘం నాయకులు యలమద్ది శ్రీనివాసరావు, పుచ్చకాయల రమేష్, తోటకూరి పాపారావు, ముదిగొండ గ్రామ సర్పంచ్ కట్టకూరి ఉపేందర్, కొండమీది రఘుపతి, తోటకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు లేని రోడ్డు ప్రయాణం ప్రమాదాలకు మూలం

**- పోలీస్ శాఖ చేపడుతున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగస్వాములు కండి**

**- గ్రామాల సర్పంచ్లు ముఖ్య నాయకులకు అవగాహన..**

**- కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఏసిపి ఎస్.సారంగపాణి**

మధిర మార్చి 26 ప్రభాతవార్త:



వాహనాలను నడిపేప్పుడు భద్రతతో పాటు జాగ్రత్త కూడా అవసరమని అజాగ్రత్తతో వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవడం జరుగుతుందని వైరా ఏసిపి సాదుల సారంగపాణి అన్నారు. గురువారం రోడ్డు భద్రత వారోత్స వాలలో భాగంగా మధిర రూరల్ సర్కిల్ పరిధిలోని రూరల్ స్టేషన్లో మండల పరిధిలోకి సర్పంచులు ముఖ్య నాయకులు గ్రామ పెద్దలతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి కి అవసరమని అన్నారు. వాహనాలు నడిపే అప్పుడు నిబంధనలను అనుసరిస్తూ నడపాలని అన్నారు. సెల్ ఫోన్ లో మాట్లాడుకుంటూ హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ ట్రాఫిక్ కు ఇతర వాహనాలకు అంతరాయం కలిగే విధంగా నడపడం సరైంది కాదన్నారు. మోటార్ వాహనాల చట్టం నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని వాహనానికి సంబంధించిన వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు అమలులో ఉండాలని మైనర్లకు లైసెన్స్ లేని వారికి వాహనాలను అప్పగించడం ద్వారా ప్రమాదాలు జరిగితే సదరు వాహన యజమానితో పాటు తల్లిదండ్రులను కూడా నేరస్థులుగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. ప్రధానంగా గ్రామాలలో ట్రాక్టర్లు ఇతర వ్యవసాయ యంత్రాలు ఆటోలు ద్విచక్ర వాహనాలు ఎటువంటి లైసెన్స్ లేకుండానే నడుపుతూ ఉంటారని ఇది చట్టరీత్యా నేరంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఇప్పటికే చేపడుతున్న అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేసేందుకుగ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాల నివారణకు మన కుటుంబం నుండే చట్టంపై అవగాహన కలిగి ఉండేలా ప్రచారాన్ని అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో కుటుంబానికి చెందిన ఒకరిని కోల్పోవడం ద్వారా ఎంతటి నష్టం జరుగుతుందో అందరికీ తెలిసిందేనన్నారు. అలాగే గ్రామాలలో నిషేధిత జూదం కోడిపందాలు మత్తు పదార్థాల విక్రయం వినియోగం అక్రమ ఇసుక రవాణా వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి తెలిసిన సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందించాలని ఏసిపి కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టిగా బాధ్యత వహించాల్సిన అవసరం ఉన్నదని, పోలీస్ శాఖ చేపడుతున్న వివిధ నిర్వహణ చర్యలకు తోడ్పాటు అందించాలని ఏసిపి కోరారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సీఐ డి మధు పట్టణ సీఐ దోమల రమేష్ రూరల్ ఎస్సై లక్షీ ్మ భార్గవి మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచ్లు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మానవ తప్పిదమే ప్రమాదాలకు కారణం

**- ప్రమాదాల నియంత్రణలో భాగస్వాములు కావాలి...**

**- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి.. ప్రయాణికులు సురక్షితంగా గమ్యానికి చేరారు...**

**- అవగాహన సదస్సులో ఎస్ఐ వీరేందర్ వెల్లడి...**

చింతకానీ ప్రభాతవార్త మార్చి 26:

రోడ్డుపై మానవ తప్పిదాలు వలన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయనిరోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని ఎస్సై వీరేందర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగారోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షి తంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించినఅరైవ్ అలైవ్ మూడోవ విడత అవగాహన సదస్సు మండలంలోని కోదుమూరు గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిరక్ష ్యం వల్లే జరుగుతున్నాయని




తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు ఈ సదస్సులో ఏఎస్ఐ సువర్ణ బాబు పోలీస్ సిబ్బంది వాహన చోదకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో 25 క్వింటాలు కొనుగోలు నిబంధన ఎత్తివేయాలి...

**- మద్దతు ధర ఏర్పాటు చేయాలని డిమాండ్..**

**- తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన వైనం...**



చింతకాని ప్రభాతవార్త మార్చి 26:



రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని,ఎకరాకు 25 క్వింటలు మాత్రమే కొనుగోలు చేయాలనే నిబంధనలను ఎత్తివేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రము లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు రైతులుతో ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా నున్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన పక్షపతిగా నిలబడుతూ రైతుల పండించిన మొక్కజొన్నలకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు ఎకరానికి సుమారు 50 క్వింటాలు పండిస్తున్న రైతులకు ప్రభుత్వం మార్క్ ఫెడ్ కేంద్రాలను ఏర్పాటు చేయకుండానే చేశామని నామమాత్రపు కేంద్రాలు ఏర్పాటు చేసి ఒక్కో రైతుకి 25 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేయాలి అనే నిబంధనలు విధిస్తూ రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు ఒక్కో రైతు సుమారు మూడు నుండి నాలుగు ఎకరాలు సాగు చేసి సుమారు 100 నుండి 200 క్వింటాలు పండిస్తున్నారని మార్క్ ఫెడ్ కేంద్రాలలో 25 క్వింటాలు కొనుగోలు చేస్తే మిగిలిన 75 క్వింటాలు రైతులు ఎక్కడ అమ్ముకోవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి చేసిన నిబంధనలను పక్కకు పెట్టేసి ప్రతి గ్రామంలో మార్క్ ఫైడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని క్వింటాకు 2400 చొప్పున మద్దతు ధర కల్పించి అదనంగా బోనస్ 500 రూపాయల కూడా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు దీంతో తాసిల్దార్ స్పందించి పై అధికారులకు తెలియపరచి మార్క్ ఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వత్స వాయి జానకి రాములు తోటకూరి వెంకట నరసయ్య యజ్ఞ నారాయణ మద్దిని బసవయ్య బల్లి వీరయ్య మండల నాయకులు దేశ బోయిన ఉపేందర్ మాదినేని రవి చిట్టి మోదు చిన్న లింగయ్య నక్కనబోయిన శాంతారావు గడ్డం కోటేశ్వరరావు పంగా గోపయ్య ఓబీన బోయిన వీరబాబు భయ్యా శ్రీను జల్లేపల్లి పుల్లయ్య మడుపల్లి కిరణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ స్టోర్స్ హెచ్ఓడిని కలిసిన నూతన పిట్ కమిటీ

- పాల్గొన్న ఐఎన్టీయూసి నేతలు వంగ వెంకట్, రమణమూర్తి

రుద్రంపూర్, మార్చి 26 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ సెంట్రల్ స్టోర్స్ లో గురువారం కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి నూతన పిట్ కమిటీ నీ పరిచయం చేశారు. పిట్ కార్యదర్శిగా సూర్యప్రభ, అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీగా రాజ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వి అమ్మాజీ, ముఖ్య సలహాదారునిగా కె.వెంకట్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా మధులత, ప్రీదియతుల్ల, కుమారి, యమునా ను ఎన్నుకున్నట్టు నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం లో పిట్ కమిటీలు ముఖ్యపాత్ర పోషిస్తాయి అని, ఉత్పత్తి ఉత్పాదక సజావుగా జరగడానికి కార్మిక సంఘ నాయకులు ముఖ్యపాత్ర పోషిస్తారని ఈ సందర్భంగా వంగ వెంకట్,రమణమూర్తి తెలిపారు. పిట్ కార్యదర్శి సూర్యప్రభకు, నూతన పిట్ కమిటీ నాయకులకు ఈ సందర్భంగా సెంట్రల్ స్టోర్స్ కార్మికులు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సెంట్రల్ స్టోర్స్ లో గుర్తింపు సంఘం పిట్ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక సమస్యలు యాజమాన్యంతో నిరంతరం చర్చిస్తూ పరిష్కరిస్తాం అని పిట్ కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది.



అనంతరం పిట్ కార్యదర్శి సూర్యప్రభ మాట్లాడుతూ... ఎఐటియుసి అగ్రనాయకత్వానికి, బ్రాంచ్ నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతూ కార్మిక సమస్యల విషయంలో రాజిలేకుండ పోరాడుతానని మేనేజ్మెంట్, యూనియన్ నాయకుల సహకారంతో కార్మికుల సమస్యలు ఏమి ఉన్నాగాని త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సెంట్రల్ స్టోర్స్ హెచ్ఓడి విత్తనాల రామకృష్ణ కి నూతన పిట్ కమిటీ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు టి.నాగయ్య, స్టోర్స్ కార్మికులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ ఉద్యోగులతోనే ఉత్పత్తి చేయించాలి

- కార్మికుల సమస్యలు పరిష్కరించండి..

- ఏరియా జీఎంను కలిసిన ఐఎన్టియూసి నేతలు...

రుద్రంపూర్, మార్చి 26 ప్రభాతవార్త:

వి.కె కోల్ మైన్స్ లో బొగ్గు తీసే పనులను సింగరేణి పర్మినెంట్ ఉద్యోగులతోనే ఉత్పత్తి చేయించాలని సింగరేణిలో ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ అన్నారు. రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నాయకులతో కలిసి కొత్తగూడెం ఏరియా లోని జిఎం ఆఫీస్ లో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును కలిసి ఏరియాలో ఉన్న పలు డిమాండ్లను మెమరాండం అందించారు. ముఖ్యంగా కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్ లొ ఉన్న ఖాళీలను ముందుగా అండర్ గ్రౌండ్ లో పనిచేసే జనరల్ అసిస్టెంట్లకు ప్రాధాన్యత ఇచ్చి, తద్వారా సర్ఫేస్ లో ఉన్న జనరల్ అసిస్టెంట్ల తో భర్తీ చేయాలని, పి.వి.కే. అండర్ గ్రౌండ్ మైన్ లో సర్ఫేస్ లో యాక్టింగ్ చేస్తున్న అండర్ గ్రౌండ్ ఉద్యోగులతోనే ఖాళీలను భర్తీ చేయాలి, సత్తుపల్లి జె.వి.ర్,ఓ.సి. పి, కిష్టారం ఓపెన్ కాస్ట్, జేవియర్ సి.హెచ్.పి,లలో డిప్యుటేషన్ పై వెళ్లిన ఉద్యోగులను కొత్తగూడెం ఏరియా వి.కె,కోల్ మైన్స్ కు తీసుకొచ్చే విధంగా చూడాలి, కొత్తగూడెం ఏరియాలోని మైన్స్,



డిపార్ట్మెంట్స్, ఓ.సి.పి లలో అవసరమైన మ్యాన్ పవర్ ను, టెక్నీషియన్స్, ఫిటర్స్, ఎలక్ట్రిషన్స్, క్లర్క్స్ స్టాఫ్ ను, సూపర్ వైజర్ స్టాఫ్ ను ఇతర డెసిగ్నేషన్లను భర్తీ చేయాలని, డిఎల్ఆర్(కాంట్రాక్ట్) కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా చూడాలని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సెంట్రల్ మరియు బ్రాంచ్ కార్యదర్శిలు పోశం శ్రీనివాస్, విప్లవ కుమార్, మెంగాని అశోక్, ట్రెజరర్ భీముడు, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాషా, ఈ మోహన్ రెడ్డి, డి శంకర్ బాబు,కే. నటరాజ్, సిహెచ్ సాగర్, మల్లికార్జున్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ భాను కమల్, భారత్, నాయకులు జల్లి కిరణ్, కలవల శ్రీనివాస్, బొజ్జ వెంకటస్వామి, కొలుగూరు శ్రీనివాస్, కే వెంకటస్వామి, గుత్తుల నవీన్, జోసెఫ్ లెనిన్, కరీం పాషా, కరీం రాకేష్, మహమ్మద్ గౌస్, ప్రసాద్, నగేష్ నరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అరాచక వాదానికి అడ్డుకట్ట వేయాలి...

- స్థల వివాదం సమస్యను సామరస్యంగా పరిష్కరించాలి

- బంద్రుగొండలో వివో బిల్డింగ్ అధికారులను కోరిన గ్రామస్తులు, పొదుపు సంఘాల మహిళలు

పాల్వంచ టౌన్, మార్చి 26 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం బంద్రుగొండ గ్రామంలో రెండు నెలల క్రితం పొదుపు సంఘాల మహిళల కోసం వి వో బిల్డింగ్ నిర్మాణం చేయాలని అధికారులు చెప్పగా... వివో బిల్డింగ్ నిర్మాణానికి స్థలం కేటాయించే విషయంలో వివాదం నెలకొన్నది అట్టి వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించి గ్రామస్తుల మధ్య, పొదుపు సంఘాల మహిళల మధ్య గొడవలు లేకుండా చూడాలని గురువారం పాల్వంచ ఎంపీడీవో, ఏపిఎం, తహసిల్దార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు బంద్రుగొండ గ్రామస్తులు, పొదుపు సంఘాల మహిళలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి దరఖాస్తు ద్వారా విన్నవించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కంటే సీతారామయ్య, కంటే భద్రయ్య (తమ్మయ్య)లు మాట్లాడుతూ... గ్రామంలో సుమారు 30 సంవత్సరాల క్రితం వన సంరక్షణ సమితి (విఎస్ఎస్) ఫారెస్ట్ ద్వారా, గ్రామస్తులందరి సహకారంతో బంద్రుగొండ గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడం జరిగింది. ఆనాటి నుండి ఇప్పటివరకు గ్రామానికి సంబంధించిన విషయాలు, చిన్నచిన్న పంచాయితీలు, బతుకమ్మ పండుగ, వినాయక చవితి, వనభోజనాల కార్యక్రమం తదితర మంచి కార్యక్రమాలకు కూడా హాలును వినియోగించుకొంటున్నామని, హాల్ చుట్టూ ప్రహరీ గోడ ఖాళీ స్థలంలో గచ్చు (ఫ్లోరింగ్) చేయడానికి నాలుగు సంవత్సరాల క్రితం గ్రామస్తులందరి ఉమ్మడి డబ్బులు రెండు లక్షల 50 వేల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, ఈ స్థలంలో ఇప్పుడు కమ్యూనిటీ హాల్ ని కూల్చివేసి వి వో బిల్డింగ్ నిర్మించాలని కొంతమంది ముఠాగా ఏర్పడి ఊరిలో గొడవలు సృష్టిస్తూ ప్రజల మధ్య, పొదుపు సంఘాల మహిళల మధ్య అంతర్గత వైరుధ్యాలను రాజేస్తున్నారని, అందులో భాగంగానే ఈనెల 23న మంగళవారం పాకాల వెంకట్రావు తన అనుచరులతో కమ్యూనిటీ హాలును దౌర్జన్యంగా కూల్చివేశాడని. వి వో



బిల్డింగ్ నిర్మించడానికి కాళీ స్థలం ఉన్నప్పటికీ, అట్టి స్థలం కూడా గ్రామస్తులు అందరి ఉమ్మడి డబ్బులతో కొనుక్కున్నదేనని. అక్కడ వి వో బిల్డింగు నిర్మిస్తే పొదుపు సంఘాల మహిళలు తమ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఎటువంటి ఆటంకం లేకుండా మంచి వెసులుబాటుగా ఉంటుందని. కానీ అలాంటి స్థలాన్ని అధికారులకు చెప్పకుండా అధికారులను కూడా తప్పుదోవ పట్టించే విధంగా గ్రామస్తుల మధ్య నిత్యం తగాదాలు పెంచుకునే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ ఏడాది వినాయక చవితి సమయంలో కమ్యూనిటీ హాల్ లో వినాయక ఏర్పాట్లు చేస్తుండగా పాకాల వెంకటరావు తన ముఠాతో వచ్చి కమ్యూనిటీ హాల్ ఊరందరిదీ మీరు కొంతమంది ఇక్కడ బొమ్మ పెట్టడానికి వీల్లేదని గొడవ చేసి నిర్వహణ ఏర్పాట్లను కూడా అక్కడి నుంచి కాళీ చేయించేదాకా ఊరుకోలేదని.తప్పనిసరి పరిస్థితిలో వినాయక బొమ్మ రోడ్డుపై ఏర్పాటు చేసుకొని కార్యక్రమాలు నిర్వహించాల్సి వచ్చిందని అన్నారు. ఊరి నడి మధ్యలో ఉన్న కమ్యూనిటీ హాల్ ని కూల్చివేసి ఇక్కడే వివో బిల్డింగ్ నిర్మిస్తామని పట్టు పట్టి దౌర్జన్యంగా కూల్చివేయడం సమంజసం కాదని. ఇప్పటికే సుమారు లక్ష రూపాయలకు పైగా నష్టపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా అభివృద్ధిని అడ్డుకుంటున్నామని మాపైనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అభివృద్ధి అంటే ఉన్న వాటిని వినియోగించుకుంటూ ఇంకా కొత్త వాటిని కూడా నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని, 30 ఏళ్లుగా ఊరి అవసరాల కోసం వినియోగించుకుంటూ గ్రామస్తులందరి డబ్బులతో అభివృద్ధి చేస్తూ మంచి పనులకు వినియోగించుకుంటున్నటువంటి కమ్యూనిటీ హాల్ ని కూల్చివేయడం అభివృద్ధి ఎలా అవుతుందని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు తగు చొరవ చూపి సమస్యను పరిష్కరించి. గ్రామస్తుల మధ్య, పొదుపు సంఘాల మహిళల మధ్య ఎటువంటి గొడవలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బంద్రుగొండ గ్రామస్తులు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## డిజిపికి స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైమ్, మార్చి 26 ప్రభాతవార్త:



భద్రాచలంలో శుక్రవారం జరగనున్న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి జిల్లాకు విచ్చేసారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్వాగతం పలికారు. జిల్లా ఆర్మడ్ రిజర్వ్ పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.



## పాల్వంచలో ట్రాఫిక్ భద్రతా లోపాలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

- రద్దీ కూడళ్లలో జీబ్రా గీతలు, ట్రాఫిక్ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్

**పాల్వంచ టౌన్,మర్చి 26(ప్రభాతవార్త):** పాల్వంచ పట్టణంలో ట్రాఫిక్ భద్రతా సదుపాయాల లేమి,తాగునీటి సమస్యలపై స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు.పట్టణంలోని ప్రధాన రద్దీ కూడళ్లైన దమ్మపేట క్రాస్ రోడ్,అంబేద్కర్ సెంటర్,బస్ స్టాండ్ సెంటర్ ప్రాంతాల్లో సరైన ట్రాఫిక్ సూచిక బోర్డులు,జీబ్రా క్రాసింగ్ గీతలు లేకపోవడంతో పాదచారులు,ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ ప్రాంతాల్లో వాహన రాకపోకలు అధికంగా ఉండటంతో రోడ్డు దాటడం ప్రమాదకరంగా మారిందని పేర్కొన్నారు.ప్రస్తుతం జరుగుతున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రోజు పరీక్షా కేంద్రాలకు వెళ్తున్న విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు.అదేవిధంగా,ఎండాకాల తీవ్రత మధ్య పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు తాగునీటి సదుపాయం లేకపోవడం కూడా పెద్ద సమస్యగా మారిందని పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద శుద్ధమైన తాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో వెంటనే చర్యలు తీసుకొని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం,జీబ్రా గీతలు వేయడం, రద్దీ సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణ సిబ్బందిని నియమించడం,అలాగే అన్ని పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.తక్షణ చర్యలు తీసుకోకపోతే సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.ఈ ఫిర్యాదును కాంట్రాక్టర్స్ కాలనీ నివాసులు,రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.వి.రమణ చౌదరి ఆధ్వర్యంలో సమర్పించారు.



# సమన్వయంతో ముందుకు సాగుదాము.. పట్టణ ప్రగతికి బాటలు వేద్దాం..

**- 23 ఎజండా అంశాలకు ఆమోదం**



**ఇల్లెందు అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త:**
సమన్వయం తో ముందుకు సాగుదాము పట్టణ ప్రగతికి బాటలువేద్దాంమనిమున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర అన్నారు.మున్సిపల్ సాధారణ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశం లో 23 ఎ జెండా అంశాలను నూతన పాలకవర్గం ఆమోదం తెలపడం జరిగింది. ఇందులో నూతన లైట్లు, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులకు సంబంధించిన రోడ్లు, డ్రైనేజీలు శుభ్రం చేయుటకు, కొద్ది రోజుల క్రితంచనిపోయిన మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులకు సంతాపం తెలపడం జరిగింది. 25 సంవత్సరాలుగా మున్సిపల్ కాంటాక్ట్ లేబర్ గా ఉద్యోగం చేసి చనిపోయిన నలుగురు కుమారులకు, లేక కూతుర్లకు ఉద్యోగం ఇవ్వాలని 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ కోరడం జరిగింది. వారి వార్డు లో ఉన్న సమస్యలను మున్సిపల్ కమిషనర్ గణేష్ కు నూతన కౌన్సిలర్లు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో, వైస్ చెర్మన్ రాజు,నీలపు రమేష్,దండు సారిక చెనిగారపు శృతి, మెరుగు కార్తీక్,జాఫర్, రమ్య, పింగళి అనూహ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భూక్య రవి నాయక్



**ఇల్లందు, మార్చి 26, ప్రభాతవార్త:**
ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భూక్య రవికుమార్ నాయక్ ఎన్నికయ్యారు. గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో 10 ఓట్ల మెజార్టీతో రవికుమార్ నాయక్ ఘనవిజయం సాధించారు. మొత్తం మొత్తం 50 ఓట్లకు 48 ఓట్లు పోల్ అవ్వగా భూక్య రవికుమార్ నాయక్ 29 ఓట్లు రాగ ప్రత్యర్థి అభ్యర్థి కీర్తి కార్తీక్ 19 ఓట్లు పోలయ్యాయి. దీంతో రవికుమార్ నాయక్ 10 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఉపాధ్యక్షురాలుగా అరుణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్ కే ఎండి ఖాసీం, సహాయ కార్యదర్శిగా సిహెచ్ నవీన్ కుమార్, కోశాధికారిగా సపావత్ బన్సీలాల్, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు బార్ అసోసియేషన్ సభ్యులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్ మాట్లాడుతూ న్యాయవాద సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని, కోర్టులో బెంచ్ కు న్యాయవాదులకు మధ్య సమన్వయకర్తగా పనిచేస్తారని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందేలా కౌన్సిల్ సభ్యులతో పాటు సీనియర్ న్యాయవాదుల సహకారంతో కృషి చేస్తారని తెలిపారు. బార్ కౌన్సిల్ అభివృద్ధికై ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు సాగుతారని తనను గెలిపించిన బార్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.





# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి

**- సిపిఎం నాయకులు పోతినేని సుదర్శన్**

**బోనకల్, ప్రభాతవార్త:** అన్నదాతలు రక్తాన్ని శ్రమగా మార్చి పంటలు పండిస్తున్నారని, వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మొక్కజొన్న కొనుగోలుపై పరిమితిని వెంటనే ఎత్తివేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని బోనకల్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు రెండు గంటలపాట ఆందోళన నిర్వహించారు. తొలుత స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి ప్రదర్శనగా బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం, స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడే రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినత పత్రాన్ని తహశీల్దార్ మద్దెల రమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు రూ.330, పత్తికి రూ.800 బోనస్ ప్రకటించిన అన్నారు. తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా 10 లక్షల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేస్తే కేవలం ఖమ్మం జిల్లాలోని లక్ష ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశారన్నారు. ఎకరానికి 25 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వాలు ప్రకటించడం దారుణమన్నారు. ఎకరానికి సుమారు 40 క్వింటాలు దిగుబడి వస్తుందని, మిగిలిన మొక్కజొన్న పంటను ఎవరు కొనుగోలు చేయాలని ఆయన ప్రశ్నించారు. నేడు మొక్కజొన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర రూ. 2400 రూపాయల ప్రకటించిందని, కానీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులు గ్రామాలలోకి రంగ ప్రవేశం చేసి క్వింటా కేవలం రూ.1600 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ ఏడాది అకాల వర్షాలు వలన పత్తి, మొక్కజొన్న పంట రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన మొక్కజొన్న రైతులకు వెంటనే పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కోతుల నుంచి మొక్కజొన్న పంటను కాపాడుకోవడానికి అన్నదాతలు అనేక కష్టాలు పడ్డారన్నారు.



# 4 లేబర్ కోడ్స్ రూల్స్ తెలంగాణలో అమలు చేయొద్దు: టియుసిఐ

**- ఈనెల 30న జిల్లా కేంద్రాలలో నిరసన**

**- షేక్ యాకుబ్ షావలి జిల్లా కార్యదర్శి**



**ఇల్లందు అర్బన్, మార్చ్ 26, ప్రభాతవార్త:**
ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ఈరోజు ఇల్లందు వాటర్ సప్లై విభాగంలో కార్మికుల మస్టర్ అడ్డా వద్ద, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్స్,ను కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయొద్దన్నారు. జరుగుతున్న శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఏ)పారిశ్రామిక సంబంధాల కోడ్, బి)వేతన కోడ్ సి) సామాజిక భద్రత కోడ్ డి) వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ ఈ నాలుగు లేబర్ కోడ్స్కార్మికులకు నష్టదాయకమన్నారు. ఈప్రతులను తగలబెట్టాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నిరసన తెలియజేయడానికి ఈనెల 30న జిల్లా సెంటర్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా కార్యదర్శి వేముల గురునాథం అధ్యక్ష కార్యదర్శులు డి మహేష్. కే సదా బాలాజీ నందు, సంజీవ్. వెంకటేష్. రాకేష్. శ్రీను. రవి. రాజు. హుస్సేన్. ఆదిలక్ష్మి కృ. పప్పు నీరజ్ సురేష్. తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్దే లక్ష్యం ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

**- మున్సిపల్ మొదటి సాధారణ సమావేశంలో చైర్ పర్సన్**

**ఇల్లందు, మార్చి 26, ప్రభాతవార్త:**
మున్సిపల్ అభివృద్దే తమ నూతన పాలకవర్గ లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో నెలకొన్న ప్రతి ఒక్క సమస్యను తప్పనిసరిగా పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ స్పష్టం చేశారు. గురువారం ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలో నెలకొన్న శానిటేషన్, వీధిలైట్లు, మంచినీటి సమస్య, కోతులు, కుక్కల బెడదను నివారించడం జరుగుతుందని చైర్ పర్సన్ తెలిపారు. వార్డులలో ఏ సమస్య వచ్చిన ఆయా వార్డు కౌన్సిలర్లు తనతో పాటు అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, వాటిని సత్వరమే పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం 23 ఎజెండా అంశాలను నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ప్రధానంగా వీధి దీపాల ఏర్పాటు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు పారిశుధ్య పనులు, డ్రైనేజీ ల ప్రక్షాళన పై ప్రధానంగా చర్చించారు. ఇటీవల మృతి చెందిన నలుగురు కాంట్రాక్ట్ కార్మికులకు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, మున్సిపల్ కమిషనర్ గణేష్,కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# మృతుని కుటుంబానికి మూడు వేల ఆర్థిక సహాయం

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం చనిపోయిన కొత్త చంద్రయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించినట్లు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామచంద్రపురం వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేస్తూ ధైర్యంగా ఉండాలని సూచిస్తూ మంత్రి సీతక్క డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశానుసారం 3000 రూపాయల నగదు అరకింట బియ్యం ఆర్థిక సహాయంగా అందించడం జరిగినది అన్నారు. చంద్రయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గొంది మురళి

**దమ్మపేట రూరల్ మార్చి 26 (ప్రభాతవార్త :**

దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి కం ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం నిర్వహించారు. అధ్యక్ష పదవి పోరులో గొంది మురళి మోహన్ ఘన



విజయం సాధించారు. అసోసియేషన్ పరిధిలోని మొత్తం 13 ఓట్లకు గాను 12 ఓట్లు పోల్ అవ్వగా, మెజారిటీ సభ్యులు మురళి మోహన్ వైపు మొగ్గు చూపారు. అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించగా, మిగిలిన కీలక బాధ్యతలకు సభ్యులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ముప్పిడి శ్యామ్ సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా లక్కినేని నరేంద్ర బాబు, కోశాధికారిగా తమ బాల రాజు, కార్యదర్శిగా తుమ్మ రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు క్రీడల కార్యదర్శిగా తిర్నాటి సంజయ్, మహిళా ప్రతినిధిగా తనగాల అరుణ కుమారి, ఈసీ1 సభ్యుడిగా దారా మాధవరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నల్లపు ఉదయ్ కుమార్ ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడిని కార్యవర్గ సభ్యులను స్థానిక న్యాయవాదులు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, షేక్ దర్గావలి, నల్లపు ఉదయ్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు కంటి చూపే ప్రధానమైంది వైరా ఏసిపి సాదుల సారంగపాణి

**తల్లాడ, మార్చి 26, ప్రభాతవార్త**

వాహనాలు నడిపే డ్రైవర్లకు కంటి చూపే ప్రధానమైందని వైరా ఏసిపి సాదుల సారంగపాణి అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో రాష్ట్ర



ప్రభుత్వం చేపట్టిన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా పోలీసులు ఐకేర్ హాస్పటల్ వారి సౌజన్యంతో స్థానిక డ్రైవర్లకు రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా 110 మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ జాతీయ రహదారిపై డ్రైవింగ్ చేయడం ఆషామాషీ కాదని ప్రతి ఒక్కరు నేత్రాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. నేత్రాలు బాగుంటేనే డ్రైవింగ్ చేయడానికి సులువుగా ఉంటుందని, నేత్రాల విషయంలో అశ్రద్ధ చేస్తే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని సారంగపాణి అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా డ్రైవర్లు డ్రైవింగ్‌పై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి, సిఐ వెంకట ప్రసాద్, ఎస్సై వెంకట కృష్ణలు దగ్గరుండి డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహింపజేశారు.

## వార్డు సభ్యులు శిక్షణా తరగతుల్లో అవగాహన పెంపొందించుకోవాలి

**తల్లాడ, మార్చి 26, ప్రభాతవార్త**

నూతనంగా ఎన్నికైన పంచాయితీ వార్డు సభ్యులు శిక్షణా తరగతుల్లో అవగాహన పెంపొందించుకోవాలని తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం రైతు వేదికలో జరుగుతున్న శిక్షణా తరగతులను ఉద్దేశించి మాట్లాడుతూ పాలకవర్గం చేపట్టే పనుల్లో వార్డు సభ్యుల పాత్ర కీలకం అని, ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరారు. ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌యుఎంవి కృష్ణారావు పాల్గొన్నారు.



## పంట మార్పిడితో భూసారం పెరుగుదల మున్సిపల్ చైర్పర్సన్ శశికళ

**అశ్వారావుపేట: రూరల్ మార్చి 26 (ప్రభాతవార్త**

పంట మార్పిడి అంటే ఒకే భూమిలో ఒకే పంటను వరుసగా వేయకుండా, వేర్వేరు పంటలను మారుస్తూ సాగు చేయడం అని, ఈపంట మార్పిడితో భూసారం పెరుగుతుంది అని, పప్పుధాన్యాలు (పెసలు, మినుములు) సాగు చేయడం ద్వారా నేలలో నత్రజని మెరుగు పడుతుంది అని మున్సిపల్ చైర్పర్సన్ జూపల్లి శశికళ అన్నారు. కొబ్బరి అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో కొబ్బరి ఆధారిత పంటల విధానం ద్వారా



ఉత్పాదకత పెంపు పథకం లో భాగంగా రైతు లకు ఎరువులు అందజేత కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. అదేవిధంగా కొబ్బరి సాగు దారులు సంఘం బాధ్యులు కొక్కెరపాటి పుల్లయ్య మాట్లాడుతూ పంట మార్పిడితో కీటక వ్యాధులు తగ్గుతాయని, ఒకే పంట వేస్తే వచ్చే కీటకాలు తగ్గుముఖం పడతాయని, ఎరువుల వాడకం తగ్గడంతో ఖర్చు తగ్గుతుంది అన్నారు. సహజంగా నేలలో పోషకాలు పెరుగుతాయని, తద్వారా ఉత్పత్తి పెరుగుతుంది అని, భూమి ఆరోగ్యంగా ఉండటం వల్ల దిగుబడి మెరుగవుతుంది. నీటి వినియోగం సమతుల్యం వేర్వేరు పంటలకు వేర్వేరు నీటి అవసరం ఉంటుంది అన్నారు. కొబ్బరి అభివృద్ధి మండలి డిప్యూటీ డైరెక్టర్ మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యాన సాగు తో లాభాలు అనేకం ఉన్నాయి అని, ఉద్యాన సాగు అంటే పండ్లు, కూరగాయలు, పూలు వంటి పంటల పండించడమేనని తెలిపారు. ఉద్యాన సాగుతో అధిక ఆదాయం తో పాటు, సాధారణ పంటల కంటే ఎక్కువ లాభం వస్తుంది అన్నారు. అంతే గాకుండా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, తక్కువ భూమిలో ఎక్కువ లాభం వచ్చేలా సాగు చేయవచ్చు అన్నారు. రైతు సంఘం నాయకులు కే.పుల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు అయ్యాక ఇన్నేళ్ళు కు కొబ్బరి అభివృద్ధి మండలి నుండి ఇక్కడి కొబ్బరి రైతులకు ఎరువులు అందడం ఇదే మొదటిసారి కావడం ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొబ్బరి అభివృద్ధి మండలి వేగివాడ కొబ్బరి నర్సరీ డైరెక్టర్, సీనియర్ సైంటిస్ట్ రఘోత్తం, డీఓ శరత్, ఉద్యాన శాఖ విస్తరణాధికారి ఈశ్వర్, రైతు సంఘం నాయకులు తుంబురు ఉమా మహేశ్వర రెడ్డి, తలసిల ప్రసాద్, తాడేపల్లి రవి, ప్రమోద్, కానూరి మోహన్ రావు లు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షకు హాల్ టికెట్లు సిద్ధం

**దమ్మపేట రూరల్ మార్చి 26 (ప్రభాతవార్త :**



మండల పరిధిలోని గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశ పరీక్ష మార్చి 29వ తేదీన జరుగుతుందని ప్రిన్సిపాల్ సంజయ్ మాలకర్ తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వెబ్సైట్లో హాల్ టికెట్లు పొందవచ్చని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వెబ్సైట్లో ప్రింట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు హాజరవాలన్నారు.




## ప్రభుత్వ సబ్సిడీని కొబ్బరి రైతులు వినియోగించుకోవాలి

### ఏకులపోతమ్మ కొబ్బరి సొసైటీ బోర్డ్

**దమ్మపేట మార్చి 26 (ప్రభాతవార్త**

దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో మంజూరైన ఎరువులను కొబ్బరి రైతులకు గురువారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొబ్బరి బోర్డు డిప్యూటీ డైరెక్టర్ మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ కొబ్బరి సాగు చేసే రైతులకు కేంద్ర ప్రభుత్వం హెక్టారు 42,000 విలువచేసే ఎరువులను ఉచితంగా పంపిణీ



చేస్తుందని ఈ సబ్సిడీని కొబ్బరి రైతులందరూ ఉపయోగించుకోవాలని అన్నారు అలాగే కొత్తగా మొక్కలు వేసే రైతులకు మొక్కకు రూ 350 రూపాయలు చొప్పున రైతు ఖాతాకు జమ చేయడం జరుగుతుందని, దమ్మపేట అశ్వారావుపేట మండలాలలో 1500 హెక్టార్లలో లో కొబ్బరి సాగు చేస్తున్నారని ఈ రైతులందరూ ఈ సబ్సిడీ వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, రావి రఘు, మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ సత్యం, గణపా రాము, కర్లపూడి బాలు, స్థానిక కొబ్బరి రైతులు పాల్గొన్నారు .

## పేట ఆసుపత్రిలో త్వరలో టిఫ్ఫా స్కాన్ సేవలు

**అశ్వరావుపేట ,అర్బన్ మార్చ్ 26 (ప్రభాతవార్త**

అశ్వరావుపేట ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అత్యంత అవసరమైన టిఫ్ఫ సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాధా రుక్మిణి తెలిపారు. టిఫ్ఫా స్కాన్ ద్వారా గర్భిణి మహిళలు కడుపులో పెరుగుతున్న పిండం యొక్క స్థితి గతులు, రుగ్మతలు, ఎదుగుదల వంటి విషయాల ముందుగానే తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఆసుపత్రిలో ఇటీవల రేడియాలజిస్ట్‌ను నియమించడంతో పాటు టిఫ్ఫా స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. ప్రతి మంగళవారం ఈ స్కాన్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇప్పటి వరకు గర్భిణీలు టిఫ్ఫా స్కాన్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. దీనివల్ల సమయం, డబ్బు రెండూ నష్టపోయేవారని పేర్కొన్నారు. ఇప్పుడు స్థానికంగానే ఈ సేవలు అందుబాటులోకి రావడంతో ఆ సమస్యకు పూర్తిగా పరిష్కారం లభించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ , డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు సహకారంతో ఆసుపత్రిలో ప్రసూతి సేవలను బలోపేతం చేయడానికి చేపట్టిన చర్యల ఫలితంగా ప్రసవాలు, శస్త్రచికిత్సల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. టిఫ్ఫా స్కాన్ సేవలు ప్రారంభమవడంతో పేద రోగులకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖర్చు అయ్యే సుమారు రూ. 2,000 నుంచి 3,000 వరకు ఆదా అవుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన మరియు ఖరీదైన టిఫా స్కాన్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ రాధా రుక్మిణి కోరారు.

## హోటల్‌లో టీ తాగిన డిజిపి

**తల్లాడ, మార్చి 26, ప్రభాతవార్త**

భద్రాచలంలో శుక్రవారం జరిగే శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొనడం కోసం వెళుతున్న రాష్ట్ర డిజిపి శివధర్‌రెడ్డి కుటుంబ సమేతంగా నర్సింహరావుపేట వద్ద ఓ హోటల్‌లో టీ తాగారు. డిజిపి ఆయన సతీమణి వేర్వేరు కార్లలో హైద్రాబాద్ నుండి భద్రచలం వెళుతూ తల్లాడ మండల సరిహద్దులో ఉన్న గోపిశెట్టి నాగేశ్వరరావు హోటల్ వద్ద డిజిపి ఎండ నుండి ఉపశమనం కలగడం కోసం టీ తాగుతానని ఎస్సై వెంకట కృష్ణకు సమాచారం ఇవ్వగా ఆయన నర్సింహరావుపేట వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఏది ఏమైనా డిజిపి స్థాయి అధికారి తన హోటల్‌లో టీ తాగడం పట్ల గోపిశెట్టి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

## యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం..

**కొణిజర్ల మార్చి 26(ప్రభాత వార్త :**

భారతదేశంలో నాటి బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, స్వాతంత్ర పోరాటంలో.. 23 ఏళ్ల వయసులోనే తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన అమరవీరులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల 95 వ వర్ధంతి సందర్భంగా గురువారం నాడు కొనిజర్లమండలం ఎల్లన నగర్ గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన, అనంతరంభగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించి, అనంతరం యుద్ధోన్మాద ఆలోచనలతో పరాయిదేశాల మీద ఆధిపత్యం చెలాయించాలని చూస్తున్న అమెరికా దురాక్రమణాల యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడదామని భగత్ సింగ్ 95వ కామ్రేడ్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్దేవ్ లకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గ్రామ కార్యదర్శిగండికోట రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కొల్లేటి నాగేశ్వరావు పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు తిప్పారావు లక్ష్మణ్,పివైఎల్ జిల్లా కార్యదర్శి జక్కుల భరత్ మాట్లాడుతూ భారతదేశాన్ని 200 సంవత్సరాలు పాలించిన బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 23 ఏళ్ల వయసులోనే పోరాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన ఆ మహావీరుల స్ఫూర్తితో ఇవాళ ప్రపంచ దేశాలపై యుద్ధాల పేరుతో తమ దురాక్రమణాలను కొనసాగిస్తున్న అమెరికా సామ్రాజవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, ఆనాడు భగత్ సింగ్ స్వతంత్రం అంటే పాలకులు మారడం కాదని పరిపాలన విధానం మారాలని చెప్పారని, తెల్లవాడు పోయి నల్లవాడు రావడం స్వతంత్రం కాదని, బానిస బ్రతుకులు పోవాలని, ప్రతి మనిషికి స్వేచ్ఛ కావాలని అదే నిజమైన స్వతంత్రం అని, ఇవాళ అమెరికా ఇరాన్ పై చేస్తున్న యుద్ధం కేవలం తమ అధిపత్యాన్ని చలాయించడానికి మాత్రమే అని, ఇజ్రాయిల్ తో కలిసి ఒక దేశ అధ్యక్షుడు చంపడం ఆ దేశం పై విచ్చలవిడిగా బాంబు దాడులు చేయడం, ఇది శాంతికి వ్యతిరేకమని ప్రతి దేశానికి తమ సార్వభౌమాధికారం ఉంటుందని, దాన్ని కాదనే హక్కు ఎవరికీ లేదని, ఇవాళ దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ అమెరికాకి తొత్తుగా మారి ట్రంపు చెప్పిన ప్రతిదానికి వత్తాసు పలుకుతున్నారని, మిత్ర దేశమైన ఇరాన్ ని కాదని, ఇజ్రాయిల్ కి మద్దతు పలకడం ఇరాన్ నుంచి రావాల్సిన ఆయిల్ సంపదలు రాకుండా ఆగిపోవడం, దేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరల కొరతకు కారణమైందని, ఈ కారణంతో గ్యాస్ ధరలను పెంచి సామాన్యులపై అధిక భారం మోపారని, వీటన్నిటికీ కారణం అమెరికా మతోన్మాద యుద్ధం మాత్రమే అని, ట్రంప్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని పిలుపునిచ్చారు.దేశం కోసం పోరాడి ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజగురు, సుగదేవుల వర్ధంతి సభలను మార్చి 23 నుండి 30 వరకు వాడవాడల జరపాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యవర్గ సభ్యులు పాశం అప్పారావు,రాపోలుకృష్ణ,గోగుల సోములు,వెంకన్న, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా,గుగులోత్ శివ, కోయడ లక్ష్మీ నారాయణ, మారోని ు పాల్గొన్నారు




## శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ

**వైరా టౌన్ మార్చి 26 (ప్రభాతవార్త)**

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపాచంద్ర కళ మురళీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి నిలువెత్తు ప్రతిరూపమని



పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, శాంతి, సహనం, విశ్వాసం వంటి విలువలు ఆదర్శమన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షి ంచారు. యువత శ్రీరాముడి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని తెలిపారు. సీతారామచంద్రుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంట సుఖశాంతులు నెలకొనాలని కోరుకున్నారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ఈ పర్వదినం అందరికీ శుభ ఫలితాలను అందించాలని ఆకాంక్షి ంచారు.

## మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**కామేపల్లి, మార్చి 26 (ప్రభాతవార్త) :**

రబీ సీజన్ లో పండిన మొక్కజొన్నలు కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మార్క్ ఫెడ్ కేంద్రాలు ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.గురువారం కామేపల్లి తహశీల్దార్ కార్యాలయం లో రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాంబాబు, కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాల్లో పైగా రబీ సీజన్లో మొక్కజొన్న సాగు చేయడం జరిగింది అని మార్క్ ఫెడ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంతో మొక్కజొన్నలు క్వింటాకు 1600, 1700 రూపాయలు మాత్రమే బహిరంగ మార్కెట్లో రైతులకు వస్తుంది అని ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలుకు ఇరవై నాలుగు వందల రూపాయలు ఉందని మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి రైతులకు మద్దతు ధర అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఇంజం నాగభూషణం, సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు బాదావత్ శ్రీనివాసరావు,రైతు సంఘం మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ, కాటినేని వెంకటేశ్వరరావు, గుండ్ల వెంకటేశ్వరరావు, జానయ్య పాల్గొన్నారు.

## నేడు ఆర్కే పురంలో శ్రీరామనవమి స్వర్ణోత్సవ వేడుకలు

### సాంప్రదాయ బద్ధంగా కళ్యాణ మహోత్సవం

### భక్తిశ్రద్ధలతో పంచామృత అభిషేకం ఏర్పాట్లు పూర్తి చేసిన ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు

**కామేపల్లి, మార్చి 26 (ప్రభాతవార్త):**

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో సువర్చలా సహిత శ్రీ అభయాం జనేయ స్వామి దేవాలయం లో శ్రీరామ నవమి స్వర్ణోత్సవ వేడుకలను శుక్రవారంసాంప్రదాయబద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధల తో



నిర్వహించడం జరుగుతుందని ఉత్స వ కమిటీ,గ్రామ పెద్దలు గురువారం తెలి పారు.స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా సీ తారామచంద్ర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుం దన్నారు.ఉదయం 7 గంటలకు ఆంజనే య స్వామి కి పంచామృత అభిషేకం,10 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి వా రి సామూహిక దివ్య కళ్యాణ మహోత్సవంనిర్వహించడం జరుగుతుందన్నారు.అం దుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇ ప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ పవి త్ర మహోత్సవంలో భక్తులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

### చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు;;చందు నాయక్

**కారేపల్లి మార్చి 26 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం హైదరాబాదులో జరగనున్న చలో అసెంబ్లీ ముట్టడికి తరలిరావాలని మాజీ బి ఆర్ఎస్ నేత భూక్య చందు నాయక్ పిలుపునిచ్చారు . కారేపల్లి లో గురువారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడే క్రమంలో ఎంతోమంది ఉద్యమకారులు ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమాన్ని కొనసాగించి నేడు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. నేడు ఎన్నో కుటుంబాలు కింద తినటానికి తిండి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారురాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి జాప్యం చేస్తుండడంతో



ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకోవాలని కోరుతూ చలో అసెంబ్లీ ముట్టడికి సహకరించాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో. జుంకీలాల్ ఇస్లావత్ బావ సింగ్ పాల్గొన్నారు.




## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కు వినతి

**కారేపల్లి మార్చ్ 26 ప్రభాతవార్త**

వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సింగరేణి మండల తహసిల్దార్ కు సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా మండల కార్యదర్శి కే




నరేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి, మిర్చి దెబ్బతిని ప్రత్యామ్నాయ పంటగా వరి మొక్కజొన్న పంటలను రైతులు చేశారని వాటిని రైతుల విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాలని ఏర్పాటు చేయాలని అన్నారు., పంటకు గిట్టుబాటు ధర అందించాలని,వరితో పాటు మొక్కజొన్నకు కూడా బోనస్సు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. పంటలు రైతు చేతికి వస్తున్న ప్రస్తుత తరుణంలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని లేనియెడల రైతులను కూడగట్టి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు, పార్టీ సీనియర్ నాయకులు తలారి దేవ ప్రకాష్, పోడు భూముల సంఘం నాయకులు పాసిని నాగేశ్వరరావు, ఈసం వెంకటేశ్వర్లు, అరేం రవి, భూక్య మల్సూర్ తదితరులు పాల్గొన్నారు

## గన్నవరం ప్రాథమిక పాఠశాలలో చైల్డ్ రీడ్ పరిశీల సమీక్షించిన సబ్ కలెక్టర్

### ఆర్డీవో కల్లూరు అజయ్ యాదవ్ పరిశీలన

**వైరా రూరల్ మార్చి 26 ప్రభాతవార్త**

వైరా మండలంలోని ప్రాథమిక పాఠశాల వైరా మరియు ప్రాథమిక పాఠశాల గన్నవరం నందు కలెక్టర్ చే సూచించబడిన ఎవరి చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది.కలెక్టర్ సబ్ కలెక్టర్ మరియు ఆర్డిఓ వైరా మండలంను ఎవరి చైల్డ్ రీడ్ కార్యక్రమంలో భాగంగా అడాప్షన్ ఇవ్వటం జరిగింది. అందులో భాగంగా విద్యార్థుల యొక్క పఠనా సామర్థ్యాలను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ప్రాథమిక పాఠశాలలో చదవటంలో వెనుకబడిన విద్యార్థులను విడిగా గ్రూపులుగా చేసుకొని సామర్ధ్యాల పెంపునకు కృషి చేయవలసిందిగా సూచించినారు అట్లే ప్రాథమిక పాఠశాల గన్నవరం నందు విద్యార్థులను పరిశీలించి తగు అభ్యసన సామర్ధ్యాలు సాధించడంలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యమ్మునుబాధ్యతారాహిత్యమును గుర్తించి మందలించడం జరిగింది. ఈ విషయంలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యంని పై అధికారులకుతెలియ జేయవల సిందిగా మండల విద్యాశాఖ అధికారిని ఆదేశించినారు, ఈరోజు నుండి ఉపాధ్యాయులు ఎటువంటి సెలవులు పెట్టకుండా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను పెట్టి అదనపు సమయం తీసుకుని తగు విద్య సామర్ధ్యా లనుపెంపొందించవలసిందిగా ఆదేశించినారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు , మండల నోడల్ అధికారి జి మాధవరావు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి సత్యనారాయణ మరియు సిఆర్పిలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు



# అసెంబ్లీ దృష్టికి నియోజకవర్గ ఆసుపత్రుల సమస్యలు..

**- నిర్మాణాలు పూర్తి.. సిబ్బంది లేక ప్రారంభించలే..**

**- అసెంబ్లీలో ఎమ్మెల్యే....**



**సత్తుపల్లి మార్చి 26 ప్రభాతవార్త:**
రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా క్వశ్చన్ అవర్ సమయంలో వైద్య విధాన్ పరిషత్ 2026 బిల్లు గురువారం ప్రవేశ పెట్టిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న ఆస్పత్రిలలసమస్యలను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అసెంబ్లీలో సభ దృష్టికి తీసుకువచ్చారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ 2026 బిల్లు ప్రవేశపెట్టినందుకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, సీఎంరేవంత్‌రెడ్డికిప్రత్యేకంగాధన్యవాదాలుతెలియజేసుకుంటూన్నానని సత్తుపల్లి నియోజకవర్గంలో కొత్తగా నిర్మించిన వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో సరైన సిబ్బందిలేకప్రారంభించలేకపోతున్నామని ఎమ్మెల్యే అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలో మూడు వైద్య విధాన పరిషత్ సి.హెచ్.సి లు ఉన్నాయని, సత్తుపల్లి సిహెచ్ సి 100 పడకలతో నిర్మాణం పూర్తి చేసుకుందని, పెనుబల్లి సిహెచ్ సి 50 పడకలతో నిర్మాణాలు పూర్తి అయిందని, కల్లూరు పట్టణంలో 30 పడకలతో సి హెచ్ సి నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రారంభానికి పై మూడు ఆసుపత్రులు సిద్ధంగా ఉన్నాయని కానీ వీటిలో కావాల్సినంత ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేదు, స్పెషలిస్ట్ డాక్టర్స్ అందుబాటులో లేరు, దానివల్ల తాము ఓపెన్ చేయడానికి కొంత భయపడాల్సిన పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే సభ దృష్టికితీసుకువచ్చారు. కల్లూరు సి.హెచ్.సి లో అయితే అసలు క్యాడర్ స్ట్రెంత్ అనేదే లేదని ఇప్పుడున్న డాక్టర్స్ కూడా ఆన్ కాంట్రాక్ట్ బేసిస్ వేరే హాస్పిటల్ నుంచి తీసుకొచ్చామని అన్నారు. మా సమస్యలుఅర్థంచేసుకొని త్వరలో ఆరోగ్య శాఖ మంత్రి మాకు క్యాడర్ స్ట్రెంత్ , అలాగే మా సత్తుపల్లి 100 బెడెడ్ హాస్పిటల్ కి సీటీ, ఎంఆర్ఐ, కూడా ఇస్తే రోగులకు ఇంకా ఎక్కువ సర్వీస్ ఇవ్వడం కుదురుతుందని ఎమ్మెల్యే అసెంబ్లీదృష్టికితీసుకువచ్చారు. మాది మారుమూల ప్రాంతం ,ట్రైబల్ ఏరియా కలిసి ఉంటుంది. కనుక డెప్యుటేషన్ మీద వాళ్ళు ఖమ్మం సరౌండింగ్స్ లో ఉండటానికి ఇష్టపడి డెప్యుటేషన్ మీద వెళ్ళిపోతున్నారు. దయచేసి ఏమన్నా వాళ్ళకి కొద్దిగా ఇన్సెంటివ్స్ ఎక్కువ ఇచ్చి, మామూలుగా ప్లేన్ ఏరియా కంటే కూడా ఇక్కడ పనిచేసే వాళ్ళకి ఇన్సెంటివ్స్ ఎక్కువ ఇస్తే గనుక వాళ్ళు ఇంకా ఎక్కువ పని చేయడానికి అవకాశం ఉంటుంది గనుక ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మీ ద్వారా మా పై సమస్యలను అర్థం చేసుకొని సకాలంలో పరిష్కరిస్తారని నేను విజ్ఞప్తి చేస్తున్నాను అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు స్పీకర్ కి విన్నవించారు. అలాగే నియోజకవర్గంలోని పెనుబల్లి మండలం తాళ్లపెంట, గంగదేవి పాడు, గ్రామాలరైతులకు చెందిన 2000 ఎకరాల భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఎంజాయ్మెంట్ సర్వే చేసి అట్టి రైతులకు న్యాయం చేసి భూ హక్కులు కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు.

# బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగావెంకటేశ్వరరావు...



**సత్తుపల్లి మార్చి 26 ప్రభాతవార్త:**
సత్తుపల్లి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగ గురువారం జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడుగా కటికల వెంకటేశ్వరరావు విజయం సాధించారు. జీ శివరామకృష్ణ పై 45 ఓట్ల ఆదిత్యంతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి సుంకర లక్ష్మణరావు తెలిపారు. మొత్తం ఓట్లు 110 కాగా అందులో 92 పోలయ్యాయి. కటికల వెంకటేశ్వరరావు 68కు ఓట్లు రాగా శివరామ కృష్ణకు 23 ఓట్లు లభించాయి ఒక ఓటు చెల్లలేదు. కటికల వెంకటేశ్వరరావును ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు సుంకర లక్ష్మణరావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కటికల వెంకటేశ్వరరావుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూకలకుంట రవి న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

# బాటసారుల దాహార్తికై చలివేంద్ర కేంద్రాలు ప్రారంభం



**కల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త:**
కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో గురువారం బాటసారుల దాహార్తికై చలివేంద్ర కేంద్రాలు ప్రారంభించారు. స్థానికంగా గల వారాహి వాటర్ ప్లాంట్ అధినేత కళ్యాణపు త్రినాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కేంద్రాలను గురువారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రముఖ వైద్యుడు రమేష్, వార్డు కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ కేంద్రాలను ప్రారంభించారు. త్రినాథ్ కుమార్తె వర్షశ్రీ జన్మదిన వేడుకల సందర్భంగా ఆయా చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేశారు. కల్లూరు పట్టణంలో గల ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో, మధిర రహదారి కుడలి ప్రదేశంలో, వారాహి వాటర్ ప్లాంట్ ఎదురుగా ఈ చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరావు, వారాహి సంస్థ యాజమాన్యం త్రినాథ్ ,కళ్యాణ్ సైదులు, లక్ష్మీ ముపురం ఉపసర్పంచ్, భూక్యా కృష్ణ, మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్, కాంగ్రెస్ నాయకులు గుగులోతు రాంబాబు, గాలం వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియాపై పక్కా నిఘ

**– సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై స్పందించిన ఎమ్మార్వో**

**కల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త:**






మండలంలో విచ్చలవిడిగా తోలుతున్నమట్టి తోలకాలపై సోషల్ మీడియాలో వచ్చిన కథనంపై స్థానిక ఎమ్మార్వో పులి సాంబశివుడు స్పందించారు. అక్రమంగా మట్టి తోలుతున్న వారు తనకు ముడుపులు ముట్ట చెబుతున్నారని వస్తున్న ఆరోపణలు అవాస్తమని అన్నారు. కొంత మంది మట్టి మాఫియా అధికారులకి తెలియకుండా అర్ధరాత్రి వేళలో అక్రమంగా మట్టి తోలడమే కాకుండా అధికారులకు డబ్బులు ముట్ట చెబుతున్నామని అందులో భాగంగా తనపై కూడా అసత్య ప్రసారాలు చేస్తున్నారని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న మట్టి మాఫియాపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తన విధి నిర్వాహణలో భాగంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విధుల్లో ఉంటామని ఆ సమయాల్లో ఎవరైనా అక్రమంగా మట్టి తోలిన అనుమతులు లేకుండా రోడ్లపై తిరిగిన టిప్పర్లను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. విధుల అనంతరం సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి అక్రమార్కుల ఆట కట్టిస్తామని అన్నారు. ఎవరైనా రెవెన్యూ అధికారులకు, సంబంధిత అధికారులకు డబ్బులు ఇస్తున్నామని చెప్పితే సరైన ఆధారాలతో సమాచారం ఇచ్చి అధికారులకు సహకరించగలరని కోరారు.

# అవార్డ్ గ్రహీతకు సన్మానం

**భూపాలపల్లి రూరల్, మార్చి 26, ప్రభాతవార్త:**
ఘనపురం మండలం చెల్పూర్ శ్రీ వినాయక శ్రీనివాస వెల్ఫేర్ సొసైటీ బస్టాండ్ ఆధ్వర్యంలో జాతీయ అవార్డు గ్రహీత ను సన్మానించారు. వ్యవస్థాపక అధ్యక్షులు అయిత రమేష్ అధ్యక్షులు పుట్టపాక కిరణ్, ఘనపురం సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ తదితరులు బస్టాండ్ సొసైటీ ఉపాధ్యక్షులు దుంప. నర్సయ్య కు కొండా లక్ష్మణ్ బాపూజీ జాతీయ సేవా రత్న అవార్డు వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మూదురుకొల్ల రమేష్, ఎర్ల శ్రీనివాస్ ,ముప్పిడోజు శ్రీనివాస్ , చక్రపు వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శంకర్‌క్యాషియర్ పాత రవీందర్, సహాయ కార్య దర్శులు హైగ్రీవ చారి , పట్టెం బద్రయ్య ప్రచార కార్యదర్శి కునారపు రఘు పాల్గొన్నారు..




# రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా

**సత్తుపల్లి మార్చి 26 ప్రభాతవార్త:**



రాజ్యసభ సభ్యులుగా నూతనంగా ఎన్నికైనవేం నరేందర్ రెడ్డి ని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో జరిగిన ఈ భేటీలో, ఇతర సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఆమె నరేందర్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందించి హృదయ పూర్వకశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన తన పదవీ కాలంలో ప్రజల గొంతుకను పార్లమెంటులో బలంగా వినిపిస్తారని, రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తారని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి ఆకాంక్షి ంచారు.

# సత్తుపల్లి లో గ్యాస్ కొరత లేదు...

**- ఈ కేవైసీ ఉంటేనే గ్యాస్...**

**- గ్యాస్ బుక్ చేసుకున్న మూడో రోజే సప్లై...**

**- అసత్య ప్రచారాలు నమ్మ వద్దు...**

**- గ్యాస్ డీలర్ అండ్ ప్రొప్రైటర్... వందనపు...**

**సత్తుపల్లి మార్చి 26 ప్రభాతవార్త :**



సత్తుపల్లి ఏరియాలోని గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ బండల కొరతలేదని ఆన్లైన్లో బుక్ చేసుకున్న మూడు నాలుగు రోజుల్లో వినియోగదారుడికి బండ సరఫరా చేయటం జరుగుతుందని కావలసినంత గ్యాస్ బండ లు గోడౌన్ లో నిల్వ ఉన్నాయని అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఇండియన్ గ్యాస్ మేనేజింగ్ డైరెక్టర్ వందనపు సత్యనారాయణ తెలిపారు. సత్తుపల్లిలోని ఆయన కార్యాలయంలో గురువారం ప్రభాతవార్త కలవుగా పై విధంగా అన్నారు. పరాయి దేశాలైన అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ పై దాడులు కొనసాగుతున్న దృష్ట్యా ఈ యుద్ధాలను కొందరు బూసిగా చూపించి గ్యాస్ కొరత ఉందని అసత్య ప్రచారాలు చేస్తున్నారని అట్టి ప్రచారాలు నమ్మవద్దని గ్యాస్ వినియోగదారులకు వందనపు సత్యనారాయణ సూచించారు. ఈ కేవైసీ ఉన్నవారికి ప్రతి ఒక్కరికి గ్యాస్ సరఫరా చేయడం జరుగుతుందని, అడ్వాన్సు బుకింగ్లు చేయించుకోవద్దని, గ్యాస్ బండ ఇంటి ముందుకి వచ్చిన తర్వాతనే ఓటిపి చెప్పాలని, అడ్వాన్సుగా ఓటీపీ లేదని ఈ సందర్భంగా వినియోగదారులకు ఆయన సూచించారు. గ్యాస్ సిలిండర్ అయిపోయిన తర్వాతనే బుక్ చేసుకోవాలని, అడ్వాన్స్ గా బుక్ చేసుకోవద్దని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల ఇళ్ల వద్ద ఖాళీగా లేవని వినియోగదారుడుబుక్ చేసుకున్న మూడు, నాలుగు రోజులలో గ్యాస్ బండ అందజేయడం జరుగుతుందని, గ్యాస్ కొరత అనేది లేదని ఈ సందర్భంగా వందనపు సత్యనారాయణ వినియోగదారులకు తెలిపారు.

# నీరందించి వరి పంటను రకంచండి

**కల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త:**
మధిర బ్రాంచ్ చివర ఆయకట్టుకు నీరందించి వరి పంటను రక్షి ంచాలని రైతులు ఎన్ఎస్పి సాగర్ అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. లేనిచో కార్యాలయం ముట్టడి చేస్తామని మధిర బ్రాంచ్ చివరి ఆయ కట్టు రైతులు హెచ్చరిస్తున్నారు. నీరు అందించి వరి పంటను రక్షి ంచాలని మండల పరిధిలోని చిన్న కోరుకొండి, తెల్లగవరం, పెద్ద కోరుకొండి, మరల పాడు, తాళ్లూరు, చెన్నూరు, వెన్నవల్లి, లింగాల తదితర గ్రామాల రైతులు కోరుతున్నారు.

# రూ.560 కోట్లతో భద్రాద్రి దేవాలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడి

### ఏ ఒక్కరి చేతిలో కాంగ్రెస్ పార్టీ బందీగా లేదు

### డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ వెల్లడి

*నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం రూ.560 కోట్లతో భద్రాచలం దేవాలయంను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. గురువారం కోరట్లగూడెం గ్రామం నందు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భద్రాద్రి, శ్రీరాముడిని పూర్తిగా విస్మరించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల ప్రత్యేక శ్రద్ధతో రూ.560 కోట్ల భద్రాద్రి దేవాలయమును దశల వారీగా అభివృద్ధి చేస్తుందని అన్నారు. గత పదేళ్ల లో బీఆర్ఎస్ చేయలేని అభివృద్ధిని రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే జీర్ణించుకోలేక ఆవాకులు, చీవాకులు పేలుతున్నారని అన్నారు. ఒక్క ఇంటికి ఒక్క తెల్లరేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ నాయకులను ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు.లక్షల కార్డులను మంజూరు చేసి ప్రతీ ఒక్కరికి సన్నబియ్యంను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకు దక్కుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఏదైనా రిస్క్ జరిగితే రూ.5 లక్షలు ప్రభుత్వం బీమా ఇస్తుందని అన్నారు. రాబోయే రోజులలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలకు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కరి చేతిలో బందీగా లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరిని ప్రభుత్వం గుర్తింపు ఇస్తుందన్నారు. సంఘటన, సృజన్ అభియాన్ లో భాగంగా పార్టీకి కట్టుబడి ఉన్న వారికి పదవులు ఇస్తున్నామని అన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు బూత్, మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ లో పార్టీ నిర్మాణం పై శిక్షణా తరగతులు జరపనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న, నెల్లూరి భద్రయ్య, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, రేగూరి వాసవి, నంబూరి రామారావు, కొత్తపల్లి సుబ్బయ్య, కడియాల నరేష్, పాకనాటి కన్నారెడ్డి, మార్తి కోటి, నల్లాని మల్లిఖార్జునరావు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు బోయిన వేణు, కట్టెకోల నాగార్జున, దుడ్డెల పవన్, కొత్తపల్లి త్రివేణి పాల్గొన్నారు.



## నాలుగు నెలల పైబడిన పశువులకు ప్రతి ఒక్కరూ గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి.!

### జిల్లా పశు వైద్య, పశు సంస్థ అధికారి డాక్టర్ బి.పురంధర్.

*తిరుమలాయపాలెం, మార్చి 26(ప్రభాత వార్త)*

నాలుగు నెలల పైబడిన పశువులకు ప్రతి ఒక్క పశువుల పెంపకం రైతులు, పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశు వైద్య, పశు సంస్థ అధికారి డాక్టర్ బి.పురంధర్ పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలం మేకలతండ గ్రామంలో గురువారం పశు




వైద్యలు డాక్టర్ షేక్ జానీ ఆధ్వర్యంలో గేదెలకు 50 ఆవులకు120 మొత్తం170 టీకాలను వినియోగించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్య, పశు సంస్థ అధికారి డాక్టర్ బి.పురంధర్ ఆకస్మిక తనకి చేశారు. అనంతరం వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ,గాలికుంటు నివారణ టీకాలను ప్రతి పశువు రైతులు వారి పశువులకు గాలికుంట నివారణ టీకాలు వేయించాలని సూచించారు.దీనివల్ల పశువుల మరణాలను అరికట్టవచ్చు, పాల ఉత్పత్తి తగ్గకుండా చూసుకోవచ్చునని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## 28న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి!!

### సిఐటియు మండల కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు!!

*నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*

ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారాంచాలని కోరుతూ ఈనెల 28న సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు, నేలకొండపల్లి మండల కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం చెరువుమాదారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్ నందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ధర్నా చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ కు 28న హైదరాబాద్ వెళ్లేందుకు ఆశ వర్కర్లకు అనుమతి ఇవ్వాలని, సమస్యలతో కూడిన మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు జి జ్యోతి, హసీనా, ప్రభావతి, పాపమ్మ, నాగేశ్వరమణి, జ్యోతి, !!నంశీల, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా గుడికి 40 వేల వ్యయంతో పందిరి నిర్మాణం.

### మొక్కుబడిన తీర్చుకున్న మహందాపురం సర్పంచ్ బోడ మంజు రవి దంపతులు...

*తిరుమలాయపాలెం, మార్చి 26(ప్రభాత వార్త)*

ఇటీవల కాలంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో మహందాపురం గ్రామ సర్పంచ్ గా విజయం సాధిస్తే గుడికి పందిరి నిర్మిస్తానని మొక్కుకున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోడ మంజు రవి దంపతులు వారి మొక్కుబడిన చెల్లించుకున్నారు. నేడు జరిగే రాములవారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా పిండిప్రోలు గ్రామంలో శివాలయం ఆవరణంలో ఉన్న నూతనంగా నిర్మిస్తున్న రామాలయం గుడి నిర్మాణం ముందు పందిరి



ఖర్చులు భరిస్తామనే మొక్కుబడిని వారు ఈ సందర్భంగా పూర్తి చేశారు. సుమారు 40 వేల రూపాయల వ్యయంతో గుడి ముందు పందిరిని నిర్మించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భక్తులు కోరుకున్న వెంటనే కోరికలు తీర్చే వారు సీతారాముల దేవుళ్ళని వారు కొనియాడారు. రానున్న రోజుల్లో ఈ రామాలయాన్ని అత్యంత అద్భుతంగా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని వారు భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్క రామభక్తులు ఈ రామాలయం వద్దకు వచ్చి పూజలు నిర్వహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలతో పాటు వివిధ రామ భక్తులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా కబడ్డీ పోటీలు

*నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి నందు జరుగుతున్న కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. నేలకొండపల్లి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖమ్మం, నల్లగొండ, భద్రాధి కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాల స్థాయిలో జరుగుతున్న కబడ్డీ పోటీలు రసవత్తరంగా మారాయి. గురువారం నాలుగు జిల్లాల జట్టు మధ్య పోటీ ఉత్కంఠభరితంగా సాగింది. ఈ పోటీలను క్రీడాకారులు ఆసక్తిగా తిలకించారు. ముగింపు పోటీలు ఉత్కంఠతగా సాగే పోటీలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణగౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జెర్రిపోతుల అంజని, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, నిర్వాహకులు పంచాయతీ వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్, మన్నె నరేష్, కాసాని సందీప్, సోడెపొంగు ప్రశాంత్, రాయపూడి రోహిత్నాధ్, తోట వాసు, చింతమళ్ల వెంకటేష్, కె.రమేష్, మహేష్, కొడిరెక్క శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






## శ్రీరామనవమి ఉత్సవ కమిటిలో నేలకొండపల్లి కి చెందిన ఇద్దరికీ చోటు...!

### మండలం నుంచి ఇరువురిని కమిటి సభ్యులుగా నియామకం

### రామదాసు జన్మస్థలంకు ప్రాధాన్యత పట్ల హర్షం

*నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామిదేవస్థానం నందు జరిగే శ్రీరామనవమి వేడకలు విజయవంతంగా నిర్వహించేందుకు గాను దేవాదాయశాఖ ఉత్సవ కమిటిని ఏర్పాటు చేశారు. మొత్తం 14 మందితో ఉత్సవ కమిటిని నియమించారు. 26 నుంచి 29 వరకు కేవలం నాలుగు రోజుల పాటు ఈ పదవిలో ఉంటారని శ్రీరామనవమి వేడుకలు శాంతియుతంగా జరిగేలా చూడటానికి ఉత్సవ కమిటిని ఏర్పాటు చేశారు. వీరిలో భక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి మండలంకు ప్రాధాన్యత కల్పించి ఇద్దరికీ స్థానం కల్పించారు. నేలకొండపల్లి గ్రామం కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్ కు ఉత్సవ





కమిటి సభ్యుడు గా నియ మించారు. అలాగే, మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన సీని యర్ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు దండా సత్యనారాయణను ఉత్సవ కమిటి సభ్యులుగా నియమించారు. అయితే పార్టీకి విధేయులుగా ఉన్న నాయకులకు గుర్తింపు ఇచ్చారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వ హాయంలో నేలకొండపల్లి కి చెందిన వంగవీటి పెద్ద కృష్ణారావు గత 30 ఏళ్ల క్రితం భద్రాద్రి దేవాలయం ట్రస్టు సభ్యులు గా పని చేశారు. తాజాగా ప్రస్తుతం ఇరువురును ఉత్సవ కమిటి సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులుగా నియమితులైదోసపాటి చంద్రశేఖర్, దండా సత్యనారాయణలు మాట్లాడుతూ శ్రీరామనవమి కళ్యాణ వేడుకను దగ్గర ఉండి జరిపించేందుకు ఉత్సవ కమిటి సభ్యులుగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వంకు, మంత్రులకు రుణపడి ఉంటామని చెప్పారు. వీరు ఇరువురి నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాజేశ్వరపురంలో దండా సత్యనారాయణ ను యువజన కాంగ్రెస్ నాయకులు పగిళ్ల పృధ్వీ, మాజీ ఉప సర్పంచ్ చిట్యాల రమేష్ లు ఘనంగా సన్మానించారు.

# నేడు " పర్ణశాలలో " శ్రీ సీతారాముల కల్యాణం

## భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను పూర్తిచేసిన అధికారులు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త**

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరగనుంది శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచల శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవాలయానికి అనుబంధ దేవాలయమైన పర్ణశాలలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయం నందు స్వామి వారి కళ్యాణం నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు శుక్రవారం తెల్లవారుజామున దేవాలయం తెరుచుట సుప్రభాత సేవ తిరువారాధన మూలవరులకు అభిషేకం అలంకారం సర్వదర్శనం తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు ఉదయం 8 గంటల నుండి మూలమూర్తులకు తిరు కళ్యాణం 9 గంటలకు ఉత్సవమూర్తులకు అలంకారం అనంతరం శ్రీ సీతారాముల ఉత్సవమూర్తులను ఆలయం నుండి ఊరేగింపుగా సమీపంలోనున్న కళ్యాణ మండపానికి ఊరేగింపుగా తీసుకొని వెళ్ళుట ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మండపంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది

### పర్ణశాలలో ఏర్పాట్లు పూర్తి

శ్రీరామ నవమిని పురస్కరించుకొని పర్ణశాలలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న తరుణంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు కళ్యాణం నిర్వహించే మండపాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు వీలుగా చలువ పందిళ్లను వేశారు దేవాలయానికి నూతన రంగులు అద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు స్వామివారి శీఘ్ర దర్శనం కోసం వంద రూపాయలు టిక్కెట్టును అధికారులు నిర్ణయించారు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్ క్లోరినేషన్ పనులను ముమ్మర పరిచారు గోదావరి వద్ద ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను సిద్ధపరిచారు తాత్కాలిక మరుగుదొడ్లు డ్రెస్సింగ్ రూమ్ లను ఏర్పాటు చేశారు దుమ్ముగూడెం మండల తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ ఎం పి ఓ వీరారెడ్డి పలువురు అధికారులు పర్ణశాలలో ఏర్పాట్లను పర్యవేక్షి స్తున్నారు దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు ఆధ్వర్యంలో శానిటేషన్ పనులు పూర్తి చేశారు పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు బెల్లం పానకం మజ్జిగ పంపిణీ చేయుటకు ఏర్పాటు చేశారు



# జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**టీఆర్‌వీకేఎస్ డిమాండ్**

**ఓ అండ్ ఎం సిబ్బందికి పదోన్నతులు ఇవ్వాలని విజ్ఞప్తి**


**కెటీపీఎస్ 7వ దశ క్వార్టర్స్ వారికి గృహభత్యం విడుదల చేయాలి**

**విద్యుత్ సౌదాలో అధికారులతో టీఆర్‌వీకేఎస్ ప్రతినిధుల భేటీ**

**పాల్వంచ టౌన్, మార్చి 26(ప్రభాతవార్త)**

హైదరాబాద్‌లోని విద్యుత్ సౌదాలో టీఆర్‌వీకేఎస్ జెన్‌కో కార్యదర్శి ముత్యాల రాంబాబు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం డైరెక్టర్ (మానవ వనరులు !! పరిశ్రమ సంబంధాలు) ఎస్.వి. కుమార్ రాజాను కలిసి పలు ముఖ్య అంశాలపై వినతిపత్రం సమర్పించింది. ఇటీవల నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులందరికీ జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఓ అండ్ ఎం సిబ్బందికి పదోన్నతులు ఇవ్వడానికి అన్ని చీఫ్ ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డైరెక్టర్ (సివిల్) ఎ. అజయ్‌ను కలిసి కెటీపీఎస్ 7వ దశలో క్వార్టర్స్ పొందిన వారికి గృహభత్యం విడుదల చేసేలా సంబంధిత చీఫ్ ఇంజినీర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సౌదా ప్రాంతీయ కార్యదర్శి నవీన్ వర్మ, వైటీపీఎస్ ప్రాంతీయ కార్యదర్శి నాదెళ్ల రవికుమార్, బీటీపీఎస్ నాయకులు చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంట చేలల్లో " సీసాల" సంగీతం



## రక్షణ కోసం రైతన్న పడరాని పాట్లు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 26:**

వ్యయ ప్రయాసలకోర్చి, ఆరుగాలం శ్రమించి రైతులు పంటలు పండిస్తూ ఉంటారు. సాగు చేసిన పంటలను చేతికొచ్చే వరకు కాపాడుకు నేందుకు వారు పడరాని పాట్లు పడుతూ ఉంటారు. పంట చేల వైపు వెళితే పంటలను కాపాడుకునేందుకు వారు పడుతున్న కొన్ని పాట్లు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. మండల పరిధిలోని బేతాళపాడు, కరివారి గూడెం, తవిసిగుట్ట తండా, చింతలతండా ప్రాంతాల్లో జొన్న, మొక్కజొన్న పంటలను ఆ ప్రాంత రైతాంగం సాగు చేసింది. ఈ పంటలు ప్రస్తుతం కంకుల నుంచి విత్తన దశకు చేరుకున్నాయి. దీంతో జొన్న పంటపై పక్షులు, పిట్టల దాడి ఎక్కువైంది. తెల్లారుతుంది అంటే చాలు జొన్న చేల పైన పలు రకాల పిట్టలు వాలిపోతున్నాయి. కంకులు లేత దశలో ఉండటంతో పిట్టలు జొన్న పంట వైపుకు ఉత్సాహం చూపుతున్నాయి. వందల సంఖ్యలో పిట్టల గుంపు చెలపై వాలి, పండించిన పంటను కళ్ళముందే తినేస్తుండటంతో కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. చివరకు జొన్న చేల చుట్టూ దగ్గర దగ్గరగా ఎత్తైన గడలు పాతి, వాటికి పైభాగంలో గాజు సీసాలు కట్టి, దీనికే పక్కన అట్ట ముక్కలను తాడుతో కట్టి వేలాడదీసున్నారు. వేలాడుతున్న అటముక్క గాలికి అటు ఇటు కదులుతూ ఉండటంతో సీసాలు శబ్దం చేస్తున్నాయి. ఆ ప్రాంతంలో సాగు చేసిన జొన్న పంట చేలల్లో ఎక్కడ చూసినా ఇవే దర్శనమిస్తున్నాయి. అటువైపు వెళ్లే వారికి సీసాల శబ్దం ద్వారా వస్తున్న సంగీతం మాత్రం వినసొంపుగా మారింది. రాత్రి పగలు తేడా లేకుండా ఈ సీసాల సంగీతం వినిపిస్తూనే ఉంటుంది. ఈ శబ్దానికి పక్షులు, పిట్టలు జొన్న పంట వైపు రావడం తగ్గుతుందని రైతుల ఆలోచన. ఇదిలా ఉండగా మొక్కజొన్న చేలలో కంకులు తినే దశకు వచ్చాయి. పంటను కాపాడుకునే రైతులు కాపలా కూడా ఉంటున్నారు. కానీ అటువైపు వెళ్లే కొంతమంది కంటికి కనపడగానే కంకులను విరుచుకు పోతున్నారు. వీరి బెడద నుండి పంటను కాపాడుకునేందుకు మొక్కజొన్న చేను చుట్టూ పాడైపోయిన పాత చీరలను చుడుతున్నారు. ఆకుపచ్చని మొక్కజొన్న చేల చుట్టూ రంగురంగుల పాత చీరలు చుట్టడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది. ఇక మరోచోట చింతలతండా గ్రామం ప్రవేశ మార్గంలో గ్రామస్తుల కోరిక మేరకు దూర ప్రాంతంలోని నర్సరీ నుంచి తెచ్చిన ఖరీదైన మామిడి మొక్కలను అటవీశాఖ రోడ్డు ఇరువైపులా నాటింది. వీటిని కాపాడేందుకు మొక్కలకు నాణ్యమైన పరదాలను చుట్టడంతో ఊరి ముందు అదో కొత్తదనం ఏర్పడింది. మొత్తం మీద ఆ ప్రాంతంలో పంటలు, మొక్కలను కాపాడుకునేందుకు రైతులు పడుతున్న బాధలు మాత్రం "సిత్రాలు"గా మారాయి.



# జాగ్రత్తలు లేని రోడ్డు ప్రయాణం ప్రమాదాలకు మూలం

## పోలీస్ శాఖ చేపడుతున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగస్వాములు కండి

## గ్రామాల సర్పంచ్లు ముఖ్య నాయకులకు అవగాహన..

## కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఏసిపి ఎస్ సారంగపాణి

**మధిర మార్చి 26 ప్రభాతవార్త**



వాహనాలను నడిపేప్పుడు భద్రతతో పాటు జాగ్రత్త కూడా అవసరమని అజాగ్రత్తతో వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవడం జరుగుతుందని వైరా ఏసిపి సాదుల సారంగపాణి అన్నారు. గురువారం రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మధిర రూరల్ సర్కిల్ పరిధిలోని రూరల్ స్టేషన్లో మండల పరిధిలోకి సర్పంచులు ముఖ్య నాయకులు గ్రామ పెద్దలతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి కి అవసరమని అన్నారు. వాహనాలు నడిపే అప్పుడు నిబంధనలను అనుసరిస్తూ నడపాలని అన్నారు. సెల్ ఫోన్ లో మాట్లాడుకుంటూ హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ ట్రాఫిక్ కు ఇతర వాహనాలకు అంతరాయం కలిగే విధంగా నడపడం సరైంది కాదన్నారు. మోటార్ వాహనాల చట్టం నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని వాహనానికి సంబంధించిన వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు అమలులో ఉండాలని మైనర్లకు లైసెన్స్ లేని వారికి వాహనాలను అప్పగించడం ద్వారా ప్రమాదాలు జరిగితే సదరు వాహన యజమానితో పాటు తల్లిదండ్రులను కూడా నేరస్థులుగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. ప్రధానంగా గ్రామాలలో ట్రాక్టర్లు ఇతర వ్యవసాయ యంత్రాలు ఆటోలు ద్విచక్ర వాహనాలు ఎటువంటి లైసెన్స్ లేకుండానే నడుపుతూ ఉంటారని ఇది చట్టరీత్యా నేరంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఇప్పటికే చేపడుతున్న అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేసేందుకుగ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాల నివారణకు మన కుటుంబం నుండే చట్టంపై అవగాహన కలిగి ఉండేలా ప్రచారాన్ని అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో కుటుంబానికి చెందిన ఒకరిని కోల్పోవడం ద్వారా ఎంతటి నష్టం జరుగుతుందో అందరికీ తెలిసిందేనన్నారు. అలాగే గ్రామాలలో నిషేధిత జూదం కోడిపందాలు మత్తు పదార్థాల విక్రయం వినియోగం అక్రమ ఇసుక రవాణా వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి తెలిసిన సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందించాలని ఏసిపి కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టిగా బాధ్యత వహించాల్సిన అవసరం ఉన్నదని, పోలీస్ శాఖ చేపడుతున్న వివిధ నిర్వహణ చర్యలకు తోడ్పాటు అందించాలని ఏసిపి కోరారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సీఐ డి మధు పట్టణ సీఐ దోమల రమేష్ రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచ్లు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.